Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 21.04.2017, శుక్రవారం సంపుటి : 36 సంచిక : 46 పేజీలు : 12, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com




# ఏపిపై కన్నేసిన బీజేపీ

- రాష్ట్రంలో పెద్దపార్టీగా ఎదగడమే లక్ష్యం
- వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరుకే మొగ్గు
- రాష్ట్ర కేడర్‌కు అమిత్‌షా నుండి సంకేతాలు

*'కాంగ్రెస్ ముక్త్ భారత్'... గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ నినాదం. క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా... మోడీ ప్రధాని అయ్యాక అందుకున్న సరికొత్త నినాదాలు. వీటిలో కొన్ని ఆచరణలో వున్నాయి, కొన్ని ప్రయోగంలో వున్నాయి. అయితే వీటన్నింటికి మించి శరవేగంగా విజయవంతమవుతున్న కార్యక్రమం 'కాంగ్రెస్ లెస్ ఇండియా'.*

అవును. కాంగ్రెస్‌పార్టీ లేని భారత దేశం కోసం ప్రధాని నరేంద్రమోడీ, ఆయన ఆలోచనలు పక్కాగా అమలు చేసే బీజేపీ సారధి అమిత్‌షాలు ఎంతో వ్యూహాత్మకంగా కృషి చేస్తున్నారు. ఉత్తరాదిన యూపీని మొదలుకొని దక్షిణాన ఏపి వరకు అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్‌ను తుడిచిపెట్టే కార్యక్రమాలు చేస్తున్నారు.

ఉత్తరాది రాష్ట్రాలను పూర్తి స్థాయిలో జయించిన కమల దళం దృష్టి తాజాగా దక్షిణాది రాష్ట్రాలపై పడింది. కేంద్రంలో శాశ్వతంగా అధికారాన్ని నిలుపుకోవాలంటే దక్షిణ భారత దేశంలోనూ అత్యధిక సీట్లను గెలవాల్సిన పరిస్థితి. ఇప్పటికే బీజేపీ కేరళలో ఓటుబ్యాంకును పెంచుకుంది. తమిళనాడులో శరవేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు కమలంకు కలిసొస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో డిఎంకె, అన్నాడిఎంకెల మాదిరిగానే ఒక ప్రధానపార్టీగా పోటీ చేయడానికి ఆ పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. ఇక కర్నాటకలో ప్రతిపక్షంగా వుంది. రేపు ఎన్నికలు జరిగాక అధికారంలోకి వచ్చే అవకాశముంది. అలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్‌ను ధ్వంసం చేస్తే ప్రధానపార్టీగా ఎదగడానికి బీజేపీకి అవకాశాలున్నాయి. అయితే అవకాశాలు వచ్చినా కూడా బీజేపీ విస్తరించనిది, ఎదగనిది ఆంధ్రప్రదేశ్‌లోనే! బీజేపీకి సొంతంగా విస్తరించే అవకాశం వచ్చిన ప్రతిసారి తెలుగుదేశం పొత్తు ఆ పార్టీకి శాపంగా మారింది. టీడీపీ చాటున బీజేపీ ఎదగలేకపోగా, క్రమంగా ఈ రాష్ట్రంలో ఆ పార్టీ కేడర్ నిర్వీర్యమవుతూ వచ్చింది.

ప్రాంతీయ పార్టీలు బలంగా వున్న రాష్ట్రాల్లో చొరబడడం బీజేపీకి కష్టంగా వుంది. అయితే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోకి సులభంగా ప్రవేశిస్తోంది. ఒక ప్రాంతీయపార్టీ, కాంగ్రెస్ వున్న రాష్ట్రాలలోనూ కాంగ్రెస్‌ను తొక్కేసి బీజేపీ పాతుకుపోతోంది. 2014 ఎన్నికలప్పుడు ఏపిలో బీజేపీ బలపడేందుకు మంచి అవకాశమొచ్చింది. రాష్ట్ర విభజన బిల్లు తేవడం ద్వారా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆత్మహత్య చేసుకుంది. కాంగ్రెస్ తెచ్చిన విభజన బిల్లును అడ్డుకుని వుంటే 2014 ఎన్నికలలోనే ఈ రాష్ట్రంలో బీజేపీ బలపడి వుండేది. అదికాకపోయినా 2014 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసివున్నా తెలుగుదేశం ఓడిపోయి వుండేది.


(మిగతా 11వ పేజీలో)

## సీట్ల కోసం...

- ఆయా నియోజకవర్గాల టిక్కెట్లకు నేతల అడ్వాన్స్ బుకింగ్

# అప్పుడే సర్దుబాట్లు!

'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' పేరుతో 2018లోనే దేశ వ్యాప్తంగా లోక్‌సభకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సమాయత్తమవుతుందనే టాక్ నడుస్తోంది. ఉన్నట్లుండి ఎన్నికలను ప్రకటిస్తే అప్పటికప్పుడు సీట్లు వెదుక్కోవడం కష్టం. అందుకే ఆయా పార్టీల్లో వున్న నాయకులతో పాటు ఇతర పార్టీల్లో వుంటూ తటస్థంగా వున్న నాయకులు కూడా తమకు అనువైన నియోజకవర్గాల సీట్లకై పావులు కదుపుతున్నట్లుగా తెలుస్తోంది. (మిగతా 11వ పేజీలో)



# తిరుగుబాట్లతో తలపోటు


★ బాబుకు చుక్కలు చూపిస్తున్న తమ్ముళ్ళు

**కాంగ్రెస్‌కు సోనియాగాంధీ, తృణమూల్ కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ, డిఎంకెకు కరుణానిధి, ఎంఐఎంకు అసదుద్దీన్ ఓవైసీ... అధినేతలు. ఆ పార్టీలకు నియంతలు. వీళ్లను విమర్శించిగాని, ఎదిరించి మాట్లాడిగాని ఆ పార్టీల్లో ఎవరూ నిలబడలేరు. ఈ పార్టీల మాదిరిగానే, ఈ పార్టీల అధినేతల మాదిరిగానే తెలుగు దేశం పార్టీకి చంద్రబాబునాయుడు నియంత. పార్టీలో ఆయనకు భజన, అభినందన తప్ప ఆయనపై విమర్శలు, ఆరోపణలు ఉండవు. అలా చేసిన వాళ్ళు పార్టీలో కూడా ఉండరు.**

అయితే పార్టీలో ఈ క్రమశిక్షణ అంతా కూడా పార్టీలోని నాయకులకు అధినేత నాయకత్వ సమర్ధతపై నమ్మకం ఉన్నంత వరకే! చంద్రబాబు ఎప్పుడైతే తన ప్రభుత్వాన్ని నిలుపుకోవడానికి తనపై తన పార్టీపై నమ్మకం లేక వైసిపి నుండి 21మంది ఎమ్మెల్యేలను వివిధ మార్గాలలో తెచ్చుకున్నాడో, అప్పుడే ఆయన నాయకత్వంపై తెలుగుదేశం నాయకుల్లో నమ్మకాలు సడలిపోయాయి. ఎప్పుడైతే సొంత ఎమ్మెల్యేలను పక్కనపెట్టి అవతల పార్టీ నుండి వచ్చిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులిచ్చాడో అప్పుడే తెలుగుదేశంలో వున్న నాయకులకు ఆయనపై వ్యతిరేక భావం ఏర్పడింది.

మంత్రివర్గ విస్తరణ జరిగిన వెంటనే ఒక్క నెల్లూరు జిల్లాలో తప్పితే అన్ని జిల్లాల్లోనూ తెలుగుతమ్ముళ్లు చంద్రబాబు నిర్ణయంపై బహిరంగంగానే తమ అసంతృప్తిని వెళ్లగక్కడం చూసాం. మంత్రి పదవి (మిగతా 11వ పేజీలో)




2017 జూనియర్ మరియు సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో విశ్వసాయి విశిష్ట విజయాలు
ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో టాప్ మార్కులతో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించి సంచలనం సృష్టించిన విశ్వసాయి
SENIOR INTER
Bi.P.C 989/1000 V.HANSITHA H.T.NO.1708216239
Bi.P.C 988/1000 P.SAI SPANDANA H.T.NO.1708239659
M.P.C 989/1000 A.L.NIHARIKA H.T.NO.1708236915
Bi.P.C 987/1000 D.BHAVYASPOORTHY H.T.NO.1708220814
Bi.P.C 986/1000 P.POOJA H.T.NO.1708236442
Bi.P.C 986/1000 A.HIBA FARHEEN H.T.NO.1708240760
Bi.P.C 985/1000 B.SAI PRATHYUSHA H.T.NO.1708218526
M.P.C 987/1000 G.KIRANMAI H.T.NO.1708225835
M.P.C 987/1000 SD.ARSHIYA H.T.NO.1708231270
M.P.C 987/1000 P.KAVITHA H.T.NO.1708240055
Bi.P.C 985/1000 G.P.A.JYOTHI H.T.NO.1708239274
Bi.P.C 985/1000 P.TANISHK H.T.NO.1708213743
Bi.P.C 984/1000 E.B.VARADHAN REDDY H.T.NO.1708216516
Bi.P.C 984/1000 B.A.NARASIMHA H.T.NO.1708236868
M.P.C 986/1000 K.HITESH ARAVIND H.T.NO.1708216964
M.P.C 986/1000 S.VINEELA H.T.NO.1708217239
M.P.C 986/1000 K.ROHITHA H.T.NO.1708225764
Bi.P.C 983/1000 I.QUINCE AGNES H.T.NO.1708225829
Bi.P.C 983/1000 P.USHA PRIYA H.T.NO.1708240375
Bi.P.C 982/1000 K.CHARITHA REDDY H.T.NO.1708240379
Bi.P.C 982/1000 M.SRIVEENA H.T.NO.1708238489
M.P.C 985/1000 CH.SAI KUMAR H.T.NO.1708214574
M.P.C 985/1000 O.MOUNIKA H.T.NO.1708217889
M.P.C 985/1000 N.SAI SRIKAR H.T.NO.1708218257
Bi.P.C 982/1000 U.SAI SRUTHI H.T.NO.1708239641
Bi.P.C 982/1000 B.PAVAN TEJA H.T.NO.1708240365
Bi.P.C 982/1000 CH.YAMINI H.T.NO.1708211906
Bi.P.C 982/1000 N.VINISHA H.T.NO.1708216149
M.P.C 985/1000 S.SAMYUKTHA H.T.NO.1708225856
M.P.C 985/1000 Y.SRAVYA H.T.NO.1708238514
M.P.C 985/1000 P.BHARGAVI H.T.NO.1708239739
Bi.P.C 982/1000 P.CHAITANYA H.T.NO.1708238060
Bi.P.C 981/1000 CH.ALEKHYA H.T.NO.1708236034
Bi.P.C 981/1000 K.VIDHI JAIN H.T.NO.1708240413
Bi.P.C 981/1000 K.YASWITHA H.T.NO.1708217044
M.P.C 984/1000 J.REBEKAH SHARON H.T.NO.1708236932
M.P.C 983/1000 S.RITHIK PRASAD H.T.NO.1708214477
M.P.C 983/1000 SD.FOWZIA H.T.NO.1708217879
Bi.P.C 980/1000 N.SAMYUKTA REDDY H.T.NO.1708236396
Bi.P.C 980/1000 K.SUSHMA H.T.NO.1708215763
Bi.P.C 980/1000 P.POOJITHA H.T.NO.1708217262
Bi.P.C 980/1000 K.SREELAKSHMI H.T.NO.1708217559
M.P.C 981/1000 L.V.S.G.S.HARSHITHA H.T.NO.1708211870
M.P.C 981/1000 V.V.S.PAVAN SAI H.T.NO.1708217635
M.P.C 981/1000 K.PAVITHRA H.T.NO.1708220874
Bi.P.C 980/1000 K.MANOGNA SUNDARI H.T.NO.1708217858
Bi.P.C 980/1000 N.SREESRITHA H.T.NO.1708218540
Bi.P.C 980/1000 M.PREETHIKA H.T.NO.1708212762
Bi.P.C 980/1000 M.LEKNOWESH H.T.NO.1708213753
M.P.C 981/1000 S.KOUSHMITHA H.T.NO.1708236116
M.P.C 980/1000 M.SIREESHA H.T.NO.1708212345
M.P.C 980/1000 B.SREE KEERTHANA H.T.NO.1708214777
Bi.P.C 980/1000 K.POOJITHA H.T.NO.1708237663
Bi.P.C 980/1000 N.HARSHA H.T.NO.1708237671
Bi.P.C 980/1000 V.SAI GEETHIKA H.T.NO.1708239653
Bi.P.C 980/1000 P.SWETHA H.T.NO.1708240768
M.P.C 980/1000 P.LIKHITH SHANKAR H.T.NO.1708237747
M.P.C 980/1000 Y.SAI ASRITHA H.T.NO.1708238552
M.P.C 980/1000 V. AASRITH H.T.NO.1708239725
JR INTER
Bi.P.C 433/440 CH.CHARITHA H.T.NO.1708138612
Bi.P.C 433/440 S.LIKHITHA H.T.NO.1709126388
Bi.P.C 432/440 S.PRIYANKA H.T.NO.1708132792
Bi.P.C 432/440 K.SAMHITHA PRIYA H.T.NO.1708121324
Bi.P.C 432/440 T.BHARGAVI H.T.NO.1708139478
Bi.P.C 431/440 SK.NAYEEM H.T.NO.1708121318
Bi.P.C 431/440 G.C.GAYATHRI H.T.NO.1709110024
Bi.P.C 431/440 P.MEGHANA H.T.NO.1708142353
Bi.P.C 430/440 R.S.V.SAHITHI H.T.NO.1709119459
Bi.P.C 430/440 K.S.JYOTIRMAYI H.T.NO.1708141183
Bi.P.C 430/440 P.PRAVALLIKA H.T.NO.1708114479
Bi.P.C 430/440 K.V.SRAVANI H.T.NO.1708111322
Bi.P.C 430/440 P.SAI HARDIK H.T.NO.1708113653
JR INTER
M.P.C 461/470 K.MANVITHA H.T.NO.1708141210
M.P.C 460/470 P.M.MOHAN REDDY H.T.NO.1708117318
M.P.C 460/470 M.VASUNDHARA H.T.NO.1708116520
M.P.C 459/470 G.GEETHAMANSWI H.T.NO.1708119175
M.P.C 459/470 K.PREM TEJA H.T.NO.1708121811
M.P.C 459/470 CH.SREELEKHA H.T.NO.1708140020
M.P.C 459/470 E.SHARON SANHITHA H.T.NO.1708117993
M.P.C 458/470 M.AKSHAY REDDY H.T.NO.1708132907
M.P.C 458/470 CH.SUMANTH REDDY H.T.NO.1708118447
M.P.C 458/470 K.PRANJALI H.T.NO.1708111946
M.P.C 458/470 M.GURU MOHAN REDDY H.T.NO.1708138184
M.P.C 458/470 G.TEJASWINI H.T.NO.1708132900
M.P.C 458/470 G.SIVA KRISHNA H.T.NO.1708138222
M.P.C 458/470 G.BHAVANA H.T.NO.17088139114
www.viswasai.com
Courses Offered
Directors Batches - Bi.P.C - A/C CLASS ROOMS
NEET,JIPMER,AIIMS & EAMCET
M.P.C - JOI JEE MAINS (NIT)
JEE ADVANCED (IIT) A/C CLASS ROOMS
ISO 9001:2008 CERTIFIED
Dr.N.Satyanarayana & G.Krishna Mohan's
VISWASAI
EDUCATIONAL SOCIETY
JUNIOR COLLEGE
Annamaiah Circle,Magunta Lay-out NELLORE. Ph:8886770470,9160306106,9160670002,03,04.

## ప్రతిభా రత్నానికి
# ప్రముఖుల అభినందనలు



ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన రత్నం కళాశాల విద్యార్థిని ఎం.లక్ష్మీకీర్తిని ఇటీవల నెల్లూరు వచ్చిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అలాగే కలెక్టర్ ముత్యాలరాజు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరుజిల్లా విద్యా రంగానికే రత్నం మాస్టారు గర్వకారణమని, ఎంతోమంది విద్యార్థులు ఆయన శిష్యరికంలోనే ఉన్నత స్థానాలు అందుకుని వివిధ హోదాల్లో పని చేస్తున్నారని ప్రశంసించారు.



# ఒకరోజు విశ్రాంతి... పోలీసన్నకు మనశ్శాంతి



ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న శుభవార్త నెల్లూరు ఎస్పీ విశాల్‌గున్నీ నోటి నుంచి వెలువడింది. విశ్రాంతి, సమయపాలన లేని విధులతో సతమతమయ్యే పోలీసు సిబ్బందికి గురువారం నుంచి ప్రయోగాత్మకంగా వారాంతపు సెలవు అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా ఎన్‌హెచ్‌వోలు చొరవ చూపాలని ఎస్పీ విశాల్‌గున్నీ అధికారులను ఆదేశించారు. బుధవారం నెల్లూరు ఉమేష్‌చంద్ర మెమోరియల్ హాల్లో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కోరిక మేరకు ఉన్నతాధికారుల అనుమతితో వారాంతపు సెలవును జిల్లాలో అమలు చేసేందుకు అన్ని విధాలుగా పరిశీలిస్తున్నామన్నారు. స్టేషన్ల వారీగా ఉన్న సిబ్బంది జాబితా సిద్ధం చేసుకుని షిఫ్ట్ విధానాన్ని అమలు చేస్తూ వారాంతపు సెలవు మంజూరు చేసేలా విధి విధానాలను సిద్ధం చేసుకోవాలని ఎన్‌హెచ్‌వోలను ఆదేశించారు. ఈ సెలవు వల్ల సిబ్బందికి కొంత వెసులుబాటు కలగడంతో పాటు మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం ఉందన్నారు. సిబ్బంది దీనిని సద్వినియోగం చేసుకుని నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. వారాంతపు సెలవులు సక్రమంగా అమలుచేసే అధికారులకు రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీ శరత్‌బాబు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కావలి ప్రజల దాహార్తి తీర్చండి



కావలి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు మంచినీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే ఈ ప్రాంతాలను సందర్శించి ప్రజలకు నీరందించి ఆదుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి కోరారు. ఈనెల 16న ఆయన కావలి పెద్ద చెరువును పరిశీలించారు. ఆ చెరువులో వున్న కొద్దిపాటి నీరు ప్రజల త్రాగునీటికి సరిపోవని, వెంటనే సోమశిల జలాలను చెరువుకు అందజేయాలని ఆయన అధికారులను కోరారు. పశువులకు కూడా తాగేందుకు సరిగా నీరందడం లేదని, వెంటనే సోమశిల జలాలు పంపిణీ చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న ఇనమడుగు శివరామిరెడ్డి మాట్లాడుతూ, కావలి ప్రాంతం పట్ల అధికారులు వివక్ష చూపుతున్నారని, కోవూరుకు రెండో పంటకు నీరిచ్చి కావలి నియోజకవర్గానికి తాగునీటికి కూడా నీరు వదలకపోవడం దారుణమన్నారు. అనంతరం ఎమ్మెల్యే చెరువుకట్ట సంగం వద్ద నివాసం వుంటున్న కుటుంబాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ కనుమర్లపూడి వెంకటనారాయణ, సాయి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పి.కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.




శుభాకాంక్షలు

ప్రకృతిలో ఆరాధ్యదైవం ఆ దివాకరుడు
సింహపురి సీమకు సేవాతత్పరుడు మా ప్రభాకరుడు
నేటి సమాజంలో మానవ సంబంధాలను మరుస్తున్నారు
తన మన భేదం లేకుండా మీ నిస్వార్ధ సేవతో మైమరిపిస్తున్నారు

సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడే
మీ సేవలకు మెచ్చి సింహపురి సీమకు వేంచేశాడు
మా ప్రభాకరుని వైభవోత్సవాలను భక్తి సేవలతో తనవితీరా సేదతీరాడు

ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా అంతకంతకూ ఒదుగుతున్న ఓ భూమాతపుత్రుడా
వేమిరెడ్డి వంశానికే వన్నె తెచ్చిన సకల సద్గుణాల సుతుడా

అమూల్యమైన మీ వజ్రసంకల్పానికి దేవుని ఆశీస్సులు తోడవ్వాలి
మీ జీవనగమనంలో మీ కుటుంబం సకల శుభాలతో ఆ చంద్రార్కం అలరారాలి
ప్రేమ నిండిన వ్యక్తివి. సేవకు ప్రతిరూపానివి. పేదలపాలిటి పెన్నిధివి.
రాబోయే రోజులలో కాబోయే శక్తివి.

మీరు నిండు నూరేళ్ళ అస్తమించని రవి వలే కీర్తిప్రతిష్టలతో ప్రకాశించాలని
చల్లని పున్నమి వెన్నెలలా ఎంతోమందికి సేవా పరంపర కొనసాగించాలని
చెక్కు చెదరని చిరునవ్వుతో ప్రశాంత తోడు నీడగా సర్వసౌభాగ్యాలతో అజరామరంగా
ప్రతాపరుద్రుని వలె విజయకీర్తిపతాకం రెపరెపలాడించాలని

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి
జన్మదిన శుభసందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

మీ అభిమాని
అనుమారెడ్డి రామ్‌ప్రతాప్‌రెడ్డి
సాయిప్రతాప్ ఎయిర్ కండీషనర్స్
15/173-ఎ, బృందావనం, నెల్లూరు - 1. ఫోన్. 0861 - 2347273.

## 'ప్రభా'తం

# రసవత్తరం.. తమిళ నాటకం

**తమిళనాడు రాజకీయాలు రోజుకో కొత్తరూపు సంతరించుకుంటున్నాయి. రేపటికి ఏమి జరుగుతుందో ఊహించలేం! మొన్నటిదాకా రాజకీయాలను శాసించిన చిన్నమ్మ శశికళ, దినకరన్‌లను అధికారపార్టీ పార్టీనుంచి బయటకు పంపేందుకు రంగం సిద్ధం చేయడంతో చిన్నమ్మకు పెద్ద షాక్ ఇచ్చినట్లయింది. పార్టీని- ప్రభుత్వాన్ని మొత్తంగా రాష్ట్రమంతా తన గుప్పెట్లోనే వుండాలనే దురాశతో, మొండి వైఖరితో చేసిన రాజకీయాలు చివరికి చీలిక వర్గాలను ఏకం చేసిందే తప్ప, చిన్నమ్మ అనుకున్నట్లు జరగకపోవడమే కొసమెరుపు.**

దురాశ దు:ఖానికి దారి తీస్తుందని పెద్దలు వూరకే అనలేదు. ఎంతో అనుభవంతో చెప్పిన మాట అది. ఇప్పుడు చిన్నమ్మ శశికళ విషయంలోనూ జరుగుతున్నది ఇదే అన్నట్లుగా వుంది. తమిళనాట చిన్నమ్మ శశికళ చేసిన రాజకీయాలు చివరికి ఆమెనే రాజకీయంగా ఏకాకిని చేస్తున్నాయా అనిపిస్తోంది..తాజా రాజకీయాలు చూస్తుంటే. జయలలిత మరణానంతరం జరిగిన రాజకీయాలు తమిళనాడులో సంచలనం కలిగిస్తే, ఆ తర్వాత శశికళ రాజకీయప్రవేశం, అనంతరం జరిగిన పరిణామాలు మరింత కలకలం సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. తాజాగా దినకరన్‌ను, ఆయన కుటుంబాన్ని పార్టీకి దూరం చేస్తూ అధికారపార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు చిన్నమ్మకు ఊహించని మరో పెద్ద షాక్ అనే చెప్పవచ్చు.

చిన్నమ్మ తొలినుంచీ మొండివైఖరితోనే రాజకీయం నెరిపింది. తమిళుల ఆరాధ్యదైవంగా ప్రఖ్యాతి గాంచిన 'అమ్మ' జయలలితకు స్నేహితురాలైన శశికళ, జయలలిత మరణానంతరం రాజకీయాలను తన గుప్పెట్లోకి తీసుకుంది. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిపోతాననే అపారనమ్మకంతో పావులు కదిపింది. చిత్తం వచ్చిన రీతిలో వ్యవహరించింది. జయలలిత మరణించగానే పార్టీకి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తాను ఎంపికైనట్లు చిన్నమ్మే ప్రకటించుకుంది. అప్పట్లో తాత్కాలిక ముఖ్యమంత్రిగా వుంటూ, అందులోనూ జయలలితకు నమ్మినబంటుగా వున్న పన్నీర్‌సెల్వంను ఆ పదవి నుంచి ఒక్కసారిగా తొలగించేయడమే కాక, పార్టీ నుంచి కూడా బయటకు పంపిన ఘనత చిన్నమ్మదే. ఆ తర్వాత తనకు ఎంతో విశ్వాసపాత్రునిగా వున్న పళనిస్వామిని రంగంలోకి తీసుకువచ్చి, ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది కూడా చిన్నమ్మే. తనకు జైలుశిక్ష ఖరారైన తర్వాత కూడా, తన కుమారుడైన దినకరన్‌ను మంత్రిని చేసి, పార్టీకి ఉపకార్యదర్శిని కూడా చేసి, తాను జైల్లో వున్నప్పటికీ తమిళనాడు రాజకీయాలను శాసించాలని భావించింది. కానీ, దురదృష్టం ఆమెను వెంటాడుతూనే వుంది. అధికారపార్టీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలతో ఆమె రాజకీయంగా ఇక కోలుకోలేనంతగా ఖంగుతింటున్నారు. జయలలిత మరణించాక ఇక పార్టీ-ప్రభుత్వమూ రెండూ తానే అయి రాష్ట్రాన్ని శాసించాలనే దురాశే చిన్నమ్మ విషయంలో ఇన్నిరకాల విపరిణామాలకు దారితీసినట్లు రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

పళనిస్వామి ముఖ్యమంత్రి అయ్యాక కూడా తదనంతర రాజకీయ పరిణామాల్లోనూ తనదే పైచేయిగా వుండాలనే చిన్నమ్మ భావన. దీంతో పళనికి పాలనలో స్వేచ్ఛ కరవైంది. మరోవైపు పార్టీలో, ప్రభుత్వంలో దినకరన్ హవా ఎక్కువైంది. ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తున్న పళనిస్వామికి ఇవన్నీ శిరోభారంగానే పరిణమించాయి. ఈ నేపథ్యంలో, కేంద్రం నుంచి కూడా సరైన సహకారం లేక, పాలన పరిస్థితి నిధుల్లేక నీరసపడే స్థితికి వచ్చింది. తమిళనాడులో ఇలా రోజుకో రకం రాజకీయం జరుగుతుంటుంది.

ఇదిలావుంటే, మరోవైపు చకచకా జరుగుతున్న రాజకీయాల్లో.. కొంతమంది ముఖ్యులైన మంత్రులు సైతం పళనిని కాదని పన్నీర్ వైపు మొగ్గు చూపుతుండడంతో, పళనిస్వామికి చివరికి ముఖ్యమంత్రి పీఠంపైనే విరక్తి కలిగే స్థితి ఏర్పడింది. దీంతో, అటు పన్నీర్-ఇటు పళనిస్వామి చీలికవర్గాల ప్రహసనం ఎంతదూరం వెళ్తుందోనని రాజకీయవర్గాల్లో బాగా చర్చనీయాంశమైంది.

అయితే, తాజా పరిస్థితుల్లో దినకరన్‌పై ఆరోపణలు వెల్లువెత్తడంతో, తమిళనాట రాజకీయాలు మరింత వేడెక్కాయి. గత రెండుమూడు రోజులుగా చకచకా జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో చీలికవర్గంగా వున్న ఇరువర్గాల వారు భేటీ అయి పార్టీని పరిరక్షించే దిశగా చర్చలు ప్రారంభించారు. అన్నా డిఎంకెని తన గుప్పెట్లో పెట్టుకున్న శశికళను, ఆమె కుమారుడు దినకరన్‌ను పార్టీనుంచి బహిష్కరించడమే పార్టీకి మేలు అనే నిర్ణయానికి వారు వచ్చినట్లుంది. ఈ వర్గ రాజకీయాలతోపాటు, దినకరన్‌పై వచ్చిన ఆరోపణలు, తదనంతర పరిణామాలతో తమిళనాడు రాజకీయాలు మరింత వేడెక్కాయి. దినకరన్‌ను, ఆయన కుటుంబాన్ని మొత్తంగా దూరంగా పెడతామని తాజాగా రాష్ట్ర ఆర్థికమంత్రి జయకుమార్ ప్రకటించడంతో అధికార అన్నా డిఎంకె (అమ్మ) పార్టీ చిన్నమ్మ శశికళకు పెద్ద షాకే ఇచ్చినట్లయింది. ఇదే సందర్భంలో చీలిక వర్గాలుగా వున్న పన్నీర్ వర్గం, అన్నా డిఎంకె (అమ్మ) వర్గం రెండూ విలీనమయ్యేందుకు జరుగుతున్న చర్చల ప్రక్రియలో మరింత వూపు వచ్చింది.

పార్టీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా దినకరన్ కుటుంబాన్ని పార్టీకి దూరం చేసి పాలన సాగిస్తాము.. పార్టీ, పాలన రెండూ ఒక కుటుంబం చేతిలో వుండకూడదన్న పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నామని అధికారపార్టీ స్పష్టం చేయడంతో పన్నీర్‌సెల్వంతో విలీనం మాటలు కలిపేందుకు వారికి దారి ఏర్పడింది. ముఖ్యమంత్రి పళనిస్వామి నివాసంలోనూ తొలుత ఈ విషయాలన్నీ చర్చించే ఒక నిర్ణయానికి రావడంతో ఇరుపార్టీల్లోనూ ఆ మేరకు ఏకాభిప్రాయం కుదరడానికి దోహదం చేసినట్లనుకోవచ్చు. శశికళ కుటుంబం పార్టీ నుంచి దూరమైతేనే విలీనం అనేమాట పరిశీలనకు వస్తుందని మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం తెగేసిచెప్పడం..ముఖ్యమంత్రి పళనిస్వామి కూడా ఆ ప్రతిపాదనలకు సరేననడంతో, ఇరువర్గాల విలీనంపై జరిగిన చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తోంది. ఎట్టకేలకు పళనిస్వామి-పన్నీర్ సెల్వం వర్గాలు రెండూ ఏకం కావడానికి జరిగిన ప్రయత్నాలు సఫలీకృతం అవుతుండడంతో రెండువర్గాల్లో కొత్త ఉత్సాహం రెక్కలు విప్పుతోంది. పన్నీర్ సెల్వంను పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుని, పళనిస్వామిని ముఖ్యమంత్రిగా కొనసాగించేందుకు కావాల్సిన వ్యూహాలన్నీ సిద్ధమైనట్లున్నాయి. అయితే, ఇదంతా బిజెపి వ్యూహామేననే వూహాగానాలూ లేకపోలేదు. రేపటి రాజకీయాలు ఎలా వుంటాయో ఊహించలేం! ఏదేమైనా.. ఇన్నాళ్లూ తమిళ రాజకీయాల్ని శాసించిన చిన్నమ్మ..ఈ తాజా పరిస్థితుల నుంచి ఎప్పటికి కోలుకుంటుందో!.. ఏమో!.. కాలమే చెప్పాలి.

## అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు




భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా॥ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడని, నేటి విద్యార్థులు, యువత, మహిళలు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఏ.పి. దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అరవ పూర్ణప్రకాష్ పేర్కొన్నారు. 14వ తేదీ నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్ణప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారి అభివృద్ధికి ఖర్చు పెట్టాలన్నారు. ఏపి దళిత మహిళాసేన నాయకురాలు తుమ్మల మేరి, పలు సంఘాల నేతలు లింగాల రవికుమార్, పోతురాజు రవి, శివ, దద్దోలు మల్లిఖార్జునగౌడ్, లక్ష్మీనారాయణ, కె.రవికుమార్, అరవ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఆఫీసర్ బదిలీ

నెల్లూరు నగరపాలక సంస్థ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణను ఆయన మాతృశాఖ అయిన ఆరోగ్యశాఖకు బదిలీ చేస్తూ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటరమణ ఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టి మూడేళ్ళ య్యింది. గత ఏడాది అక్టోబర్‌లోనే గడువు ముగిసినా, పదవీకాలాన్ని పొడిగించ దంతో ఎంహెచ్ఓగా కొనసాగుతున్నారు. జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు ఆదేశాల ప్రకారం కమిషనర్ ఆయన్ను మాతృశాఖకు బదిలీ చేశారు. శానిటేషన్, ట్రేడ్ లైసెన్స్ ఇన్‌ఛార్జిగా శివనాగేశ్వరరావును నియమించారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు జారీచేసే బాధ్యతలను అదే విభాగానికి చెందిన అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసమూర్తికి అప్పగించారు.

## 30న మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు

నెల్లూరు అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం టౌన్‌హాల్ వర్ధమాన సమాజంలో ఉదయం 10గంటల నుండి మహాకవి శ్రీశ్రీ 108వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు సిఆర్ రాఘవ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సినీ, లలిత, జానపద, శాస్త్రీయ సంగీత పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4గంటల నుండి కవితా పఠనం జరుగుతుందన్నారు. 5గంటలకు శ్రీశ్రీ విరచిత సినీ గేయ సంగీత విభావరి జరుగుతుందన్నారు. అనంతరం సాయంత్రం 6గంటలకు జరిగే జయంతి సభకు నెల్లూరు నగర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సింహపురి సాహిత్యాభిమానులు, కళాకారులు పాల్గొని జయప్రదం గావించాలని కోరారు.

## వీఆర్‌కు పొదలకూరు ఎస్సై

నెల్లూరుజిల్లా పొదలకూరు సబ్‌ఇన్స్‌పెక్టర్ కె.ప్రసాద్‌రెడ్డిని జిల్లా ఎస్పీ విశాల్‌గున్నీ విఆర్‌కు పిలిచారు. ఆయన గత ఇరవై రోజులుగా సెలవులో వున్నారు. గత నెలలో పొదలకూరు పంచాయితి లింగంపల్లి దళితవాడకు చెందిన తండ్రి, కొడుకుల ఆస్తి గొడవల్లో ఎస్సై జోక్యం చేసుకుని అతని కొడుకును విచారణకు స్టేషన్‌కు పిలిపించి కొట్టినట్లు ఎస్పీకి ఫిర్యాదు అందింది. ఆ తర్వాత ఎస్సై సెలవుపై వెళ్లారు.




## పెన్షనర్ కష్టాలు

సీనియర్ సిటిజన్‌లు పెన్షన్ కోసం 15/జి, 15/హెచ్ ఫారాలు సమర్పించడానికి వస్తే నెల్లూరు బార్యాక్స్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారు. వార్షికాదాయం 2,50,000 దాటింది... ఫారాలు ఇవ్వం అంటున్నారు. పెన్షనర్లు చెప్పింది వినడం లేదు. పెన్షన్‌లు ట్రెజరీవాళ్ళు ఇస్తారు. ఆదాయ పరిమితి దాటితే టిడిఎస్ కట్ చేస్తారు. బ్యాంకులోని వారి డిపాజిట్లపై వడ్డీ పరిమితి దాటితే టిడిఎస్ కట్ చేస్తారు. ముసలి ముతకా ఎండలో పడి వస్తే, ఈ విధంగా కుంటి సాకులు చెప్తూ... ఇబ్బంది పెట్టడం ఎస్‌బిఐ సిబ్బందికి తగదు. ఇది అన్యాయం కూడా!

**కె.నాగభూషణం, నెల్లూరు.**

## కేసీఆర్ తలతిక్క నిర్ణయాలు

రిజర్వేషన్ల వల్లే దేశంలో అనర్థాలు తలెత్తుతున్నాయి. కులాల మధ్య అంతరాలు అలాగే కొనసాగుతున్నాయి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చినపుడు కేవలం పదేళ్ల పాటే రిజర్వేషన్లు అమలులో ఉండాలని, ఆ తర్వాత అవసరాన్నిబట్టి అమలు చేయాలని చెప్పారు. కాని ఇప్పుడు రిజర్వేషన్ల విధానం పూర్తిగా మారిపోయింది. రిజర్వేషన్లు రాజకీయ పార్టీలకు ఓట్ల బ్యాంకు అస్త్రాలుగా మారాయి. రిజర్వేషన్లు కులాల నుండి మతాలకు కూడా పాకాయి. 2014 ఎన్నికల్లో కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఏపిలో చంద్రబాబు అధికారంలోకి వస్తే, తెలంగాణలో ముస్లింలకు రిజర్వేషన్లు ఆశపెట్టి కేసీఆర్ అధికారం చేజిక్కించుకున్నాడు. అన్నట్లే ఇప్పుడు ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేసాడు. ఉన్న విద్య, ఉద్యోగ అవకాశాలను కులాలు, మతాల పరంగా పంచుకునిపోతే ఇక పేద అగ్రవర్ణ ప్రతిభావంతులు ఎక్కడ బ్రతకాలి.

**సి.రాజీవి, నెల్లూరు.**

## నెల్లూరులో విధ్వంసం

భూగర్భ డ్రైనేజీ పేరుతో నెల్లూరు నగరంలో జరుగుతున్న విధ్వంసకాండను చూస్తుంటే బాధేస్తోంది. వందలకోట్ల ఖర్చు పెట్టి వేసిన సిమెంట్ రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. ఒకసారి సిమెంట్ రోడ్డు పగిలిందంటే అతకడం కష్టం. నగరంలో కొన్ని వందల కిలోమీటర్ల సిమెంట్‌రోడ్లను ఇప్పటికే నాశనం చేసిపెట్టారు. ఏ ప్రాంతంలో రోడ్డు కూడా సక్రమంగా లేదు. ప్రజలు వ్యతిరేకించినా కూడా హడ్కో నుండి అప్పు తెచ్చి ఈ భూగర్భడ్రైనేజీ పనులు ఎందుకు చేస్తున్నారన్న విషయం ప్రభుత్వంలోని పెద్దలకే తెలియాలి.

**పూదోట ఇమ్మానియేల్, నెల్లూరు.**



# కలుస్తారా... కలసి నడుస్తారా?

*టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్, వైసిపి, సీపీఎం, సీపీఐ, లోక్‌సత్తా... ఇంకా పలు పార్టీలను గ్రైండర్‌లో వేసి గంటసేపు రుబ్బిన తర్వాత వచ్చిన పదార్థమే నేటి తెలుగుదేశంపార్టీ! ఒకప్పటి ఎన్టీఆర్ ఒరిజినల్ పార్టీ మాత్రం ఇది కాదు. ఇది పక్కా చంద్రబాబు తెలుగుదేశం. కాబట్టే ఈ పార్టీలో ఇప్పుడు అన్ని పార్టీల అవలక్షణాలు కనిపిస్తున్నాయి. అన్ని పార్టీలలో వుండే చెడు సంస్కృతి అంతా కూడా ఇప్పుడు ఈ ఒక్క పార్టీలోనే కనిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌లో వుండే కుమ్ములాటలు, తిరుగుబాట్లు తెలుగుదేశం లోనూ నెలకొన్నాయి. ఎంతైనా ఇందులో ఇప్పుడు కాంగ్రెస్ రక్తం కలిసిందిగా!*

నెల్లూరుజిల్లా తెలుగుదేశం పార్టీలోనూ తిరుగుబాట్లు, వర్గ గలాటాలు కామన్‌గా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రి పదవిని చేజిక్కించుకున్నాడు. అయితే మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని వాళ్ళి తొక్కాలి, వీళ్ళి తొక్కి నార తీయాలి అనే పద్ధతిలో కాకుండా 'కలిసినడుద్దాం... పార్టీని ముందుకు నడిపిద్దాం' అనే కొత్త కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టాడాయన. మూడేళ్ళ ఎడమొగం పెడమొగంగా వున్న మంత్రి పి.నారాయణకే మొదటి స్నేహహస్తం అందించాడు. ఆ తర్వాత పార్టీలో పెద్ద కుటుంబంగా వున్న ఆనం సోదరులకు స్నేహహస్తం అందించారు. ఇక మంత్రి పదవి కోసం తనతో పోటీపడ్డ బీద రవిచంద్రతో మొదటిరోజే కలిసిపోయాడు. ఇక ఒకే పార్టీలో వున్నా, వేర్వేరు పార్టీలలో వున్నా సోమిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డిలు నిప్పు, ఉప్పు లాగా వుండేవాళ్ళు. సోమిరెడ్డి ప్రమాణస్వీకారానికి ఆనం సోదరులతో పాటు ఆదాల కూడా హాజరు కాలేదు. అయినా కూడా ఆదాలను కలుపుకుపోవాలనే ఆలోచనతో సోమిరెడ్డి వున్నాడు.

ఇక ఎన్నికలకు రెండేళ్ళే వున్నాయి. మంత్రి బాధ్యతలను సోమిరెడ్డి సమర్ధవంతంగానే నిర్వర్తిస్తాడు. చంద్రబాబుకు కూడా ఆ నమ్మకముంది. అయితే నిన్న జరిగింది ఎన్నికల మంత్రి వర్గ విస్తరణ. ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే కొత్తవాళ్ళకు మంత్రిపదవు లిచ్చాడు. సోమిరెడ్డికి రాజకీయ కోణంలోనే మంత్రిపదవి వచ్చింది. ఈ రెండేళ్ళలో జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయాల్సి వుంది. తెలుగుదేశం పార్టీ బలహీనంగా వున్న జిల్లాల్లో నెల్లూరొకటి. ఇక్కడ పార్టీని పటిష్టం చేయడం కత్తిమీద సామే! ఈ రెండేళ్ళు సోమిరెడ్డికి పరీక్షా కాలమే! అటు మంత్రిగా ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తూనే ఇటు జిల్లా మంత్రిగా పార్టీ ప్రయోజనాలు చూడాలి. పార్టీలో అందరినీ కలుపుకుని పోతేగాని ఇది సాధ్యం కాదు. అందుకే మంత్రికాగానే అందరికీ ఆయన స్నేహహస్తం అందించాడు. ఎంతమంది ఆయన స్నేహాన్ని స్వాగతిస్తారో చూడాలి!

# మే 1న రంగనాధునికి శోభాయమానంగా పుష్పపల్లకి

## ఈ నెల 21 నుంచి భగవద్రామానుజుల సహస్రాబ్ది జయంతి మహోత్సవాలు



నెల్లూరులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తల్పగిరి రంగనాధస్వామి దేవాలయంలో కొలువైవున్న భగద్రామానుజాచార్యుల సహస్రాబ్ది (1000వ) తిరునక్షత్ర మహోత్సవాలు ఈనెల 2 నుంచి మే 1వ తేది వరకు నేత్రపర్వంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా, మే 1న శ్రీ భగవద్రా మానుజాచార్యులవారికి వైభవోపేతంగా ఏకోత్తర (1001) సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం, రాత్రి 9 గంటలకు శ్రీ భూ సమేత శ్రీ రంగనాధస్వామికి పుష్పపల్లకీ మహోత్సవం, ఆ తర్వాత భగవద్రామానుజాచార్యులవారికి విశేష పుష్పాలంకరణతో నగరోత్సవం నిర్వహిస్తామని ఆలయ ఛైర్మెన్ మంచికంటి సుధాకర్‌రావు, ఆలయ ఇ.ఓ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 21వ తేది సాయంత్రం 6 గంటలకు అష్టాక్షరి యాగానికి అంకురార్పణ చేస్తారని, అనంతరం విశేష పూజలు నిర్వహిస్తారని తెలిపారు. 22వ తేది ఉదయం 8.15 నుంచి 11 గంటలవరకు, మళ్ళీ సాయంత్రం 6.30 నుంచి 8 గంటల వరకు యాగ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తారని, 22 నుంచి వరుసగా ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు స్వామివారికి వాహనోత్సవాలు నిర్వహిస్తారన్నారు. 22న బంగారు పల్లకీ పేట ఉత్సవం, 23న చిన్నశేష వాహన పేట ఉత్సవం, 24న గజవాహన పేట ఉత్సవం, 25న సింహవాహన పేట ఉత్సవం, 26న హంసవాహన పేట ఉత్సవం, 27న అశ్వ వాహన పేట ఉత్సవం, 28న చంద్రప్రభ వాహన పేట ఉత్సవం నిర్వహిస్తారని, 29న ఉదయం 7 గంటలకు పెద్ద శేషవాహన పేట ఉత్సవం, రాత్రి 8 గంటలకు ఆస్థాన సేవ, 30వ తేది ఉదయం 6.30 గంటలకు వైభవంగా రథోత్సవం వుంటాయని, రాత్రి 8 గంటలకు ఆస్థాన సేవ నిర్వహిస్తారని వారు తెలిపారు. మే 1న వేకువన 2 గంటలకు సుప్రభాత సేవతో శ్రీ భగవద్రామానుజుల సహస్రాబ్ది మహోత్సవాలు ప్రారంభమవుతాయని, వేకువన 4 గంటలకు మంగళగిరి తిరిచ్చి శ్వేత ఛత్ర మహోత్సవం, శ్రీ భగవద్రామానుజ మంగళాశాసనం పుష్పాంజలి కార్యక్రమం వుంటాయని, అదేరోజు ఉదయం 6.30 గంటలకు ప్రఖ్యాత క్లారినెట్ వాద్యకారుడు ఏకేసి నటరాజన్ క్లారినెట్ కచ్చేరీ వుంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం, ఆ రోజు ఉదయం 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాధస్వామివారికి, శ్రీ భగవద్రామానుజాచార్యులవారికి ఏకోత్తర సహస్ర కలశాభిషేక మహోత్సవం నిర్వహిస్తారని వివరించారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రసిద్ధ శాక్సోఫోన్ కళాకారుడు కదిరి గోపాల్‌నాథ్ శాక్సోఫోన్ కచ్చేరీ వుంటుందన్నారు.

మే 1న శ్రీ రంగనాధస్వామివారికి పుష్పపల్లకి మహోత్సవ, శ్రీ భగవద్రామానుజులవారికి విశేష పుష్పాలంకారాలు వుంటాయన్నారు. అదే రోజు రాత్రి 9 గంటల నుంచి అత్యంత వైభవంగా స్వామివార్లకు నగరోత్సవం వుంటుందని, రంగనాయకులపేట నుంచి సంతపేట, ట్రంకురోడ్డు మీదుగా కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపాన వున్న ఉభయకర్త కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి వరకు కన్నులపండువగా నగరోత్సవం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా భజనలు, కీర్తనలు, పురాణ ప్రవచనాలు, ప్రముఖులచే ఆధ్యాత్మికోపన్యాసాలు వుంటాయని, ఇవికాక ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేశామని వారు పేర్కొన్నారు.



ఈ నెల 22 నుంచి మే 2 వ తేది వరకు ప్రతినిత్యం మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నప్రసాద వితరణ వుంటుందన్నారు. ఎంతో వేడుకగా జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొని స్వామి వార్లను దర్శించుకుని తరించాలని వారు విజ్ఞప్తి చేశారు.


అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు


## నెల్లూరు పోలీసులు...

# భలేగా పనిచేస్తున్నారు

### మెచ్చుకున్న విపిఆర్



జిల్లాలో నేరాల అదుపుకు, ట్రాఫిక్ కంట్రోల్‌కు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నెల్లూరు పోలీసులు భలేగా పని చేస్తున్నారని విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. నేరాల అదుపుకు, ట్రాఫిక్ కంట్రోల్‌కు ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఇటీవల డిజిపి సాంబశివరావు ప్రారంభించడం తెలిసిందే! దీనికి సహాయసహకారమందించిన వేమిరెడ్డిని ఎస్పీ విశాల్‌గున్నీ మర్యాదపూర్వకంగా ఆహ్వానించడంతో 17వ తేదీ ఆయన జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లారు. కమాండ్ కంట్రోల్‌రూమ్‌ను, ఎస్పీ బంగ్లాలో గ్రీనరీని, పోలీస్‌గ్రౌండ్‌లో క్రికెట్ స్టేడియం, ఫుట్‌బాల్ కోర్టు, జిమ్‌ను ఆయన పరిశీలించారు. నేరాల అదుపుకు, శాంతిభద్రతల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ వ్యవస్థతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రజల సహకారం కూడా తీసుకుంటుండడం అభినందనీయమని విపిఆర్ పేర్కొన్నారు. ఎస్పీ విశాల్‌గున్నీ మాట్లాడుతూ సమాజానికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దాతృత్వగుణం ఎంతో గొప్పదన్నారు. విపిఆర్ ఫౌండేషన్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో పోలీసుకుటుంబాలను కూడా కలుపుకు పోవాలన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని ఎస్పీ విశాల్‌గున్నీ, పోలీసు అధికారులు సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శరత్‌బాబు, డిఎస్పీ వెంకటరాముడు, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.ప్రసాదరావు, విపిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

# 30లోగా జీఎస్టీలో చేరాలి



కేంద్ర, రాష్ట్ర పరిధిలోకి వచ్చే పన్ను చెల్లింపుదారులు ఈ నెల 30వ తేదీలోగా జీఎస్టీ పరిధిలోకి మారాలని సెంట్రల్ ఎక్సైజ్ సర్వీస్ ట్యాక్స్ కమిషనర్ ఎస్.కె.రెహమాన్ తెలిపారు. నెల్లూరు మినీబైపాస్‌రోడ్డు అన్నమయ్య సర్కిల్ వద్దనున్న కమిషనరేట్‌లో సోమవారం జీఎస్టీ www.neorec_ef_rt.gov.in వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు జీఎస్టీలోకి మారేందుకు ఈ వెబ్‌సైట్ దోహదపడుతుందన్నారు. జీఎస్టీ ముసాయిదా నిబంధనలు, రిటర్న్‌లు, రీఫండ్‌లు వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ బదలాయింపు ప్రక్రియలో భాగంగా పన్ను చెల్లింపుదారులు పూర్తి వివరాలను మైగ్రేషన్ ద్వారా ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్లో పొందుపరచాలన్నారు. ఆడిటర్లు, ట్యాక్స్ ప్రాక్టీషనర్లు రిజిస్ట్రేషన్ నమోదుకు సహకరించాలని కోరారు. జూలై 1వ తేదీ నుంచి జీఎస్టీ అమలవుతోందన్నారు. జీఎస్టీతో పరోక్ష పన్నుల రూపమే మారిపోతుందని చెప్పారు. వ్యాపార సంస్థలు జీఎస్టీ నెట్‌వర్క్ అనుకూలంగా సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చుకోవాలన్నారు. జీఎస్టీ చట్టంలో పన్నులు ఎగ్గొట్టడం కుదరదని వెల్లడించారు. జీఎస్టీలో పన్ను కట్టే బాధ్యత ఎంత ఉంటుందో దాన్ని వసూళ్ళు చేసే బాధ్యత కూడా అధికారులపై అంతే ఉంటుందన్నారు. జీఎస్టీ వ్యవస్థను ప్రపంచంలో సగం దేశాలకుపైగా అవలంభిస్తున్నాయన్నారు. సేవాపన్ను రిజిస్ట్రేషన్ తీసుకుని రిటర్న్‌లు సమర్పించడం నిలిపివేసిన వారు ఎక్కువమంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వారందరికీ జీఎస్టీ ఒక వరం లాంటిదన్నారు. జీఎస్టీ నమోదుకు సంబంధించి అదనపు సమాచారం కోసం కేంద్ర ఎక్సైజ్ సేవాపన్ను అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం డిప్యూటీ కమిషనర్ చాన్‌బాషా, అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.




# నెల్లూరు కబుర్లు

## భానుడు... భగభగ



సూర్యుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఏప్రిల్ నెలాఖరుకే సినిమా చూపిస్తున్నాడు. ఇప్పటికే ఎండలు 43డిగ్రీలను తాకాయి. ఇంకా వడగాల్పులు మొదలుకాలేదు. మే నెల రాలేదు. రోళ్ల పగిలే రోహిణికార్తె ముందుంది. ఇప్పుడే ఎండలు ఈ రేంజ్‌లో వున్నాయంటే, ఇంక మే నెలలో ఎలా వుంటాయోననే ఆందోళన జనంలో మొదలైంది. ఉదయం 10గంటలుపైన రోడ్ల మీదకు రావాలంటే జనం భయపడుతున్నారు. నిన్న మొన్నటిదాకా ఉదయం, సాయంత్రం వేళల్లో వాతావరణం కొంచెం చల్లబడేది. ఇప్పుడు అది కూడా లేదు. ఉక్కపోత భరించలేనంతగా మారింది. వడదెబ్బకు వృద్ధులు, పిల్లలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ, వ్యవసాయ, రోడ్ల నిర్మాణ కార్మికులు ఎండల్లో మగ్గుతూ పనులు చేస్తున్నారు. ఇప్పుడు కాస్తున్న ఎండలను చూస్తూ మేలో కాయబోయే ఎండలను తలచుకుంటే జనంకు దడ మొదలవుతుంది.

## 10కోట్లతో ఫుట్‌పాత్‌లు



నెల్లూరు మినీబైపాస్ రోడ్డులో పాదచారులు నడిచేందుకు వీలుగా 10కోట్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తామని మేయర్ అజీజ్ వెల్లడించారు. 17వ తేదీ మినీబైపాస్‌లో డివైడర్ల మధ్య నాటుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. నగరంలో 15కిలోమీటర్ల మేర డివైడర్లపై మొక్కలు పెంచుతున్నామన్నారు. మొక్కలు నాటాక డివైడర్లకు రంగులు కొట్టిస్తామన్నారు.

మేయర్ సాబ్... ఫుట్‌పాత్‌లు కట్టించడం బాగానే వుంటుంది... అయితే ఆ ఫుట్‌పాత్‌లు పాదచారులకు ఉపయోగపడకపోగా ఆక్రమణదారుల వ్యాపారాలకు బాగా ఉపయోగపడుతున్నాయి. ఫుట్‌పాత్‌లను కట్టడం కాదు, వాటిని ప్రజలకు ఉపయోగ పడేలా చూడండి.

## తమ్ముళ్ళ తగవులాట!

నెల్లూరు నగరపాలక సంస్థలో కార్పొరేటర్లు పార్టీవారీగా కంటే వర్గాల వారీగా తగవులాడుకుంటుంటారు. అవసరాన్నిబట్టి తన్నుకుంటుంటారు. కౌన్సిల్‌లో పేరుకు అయిదు పార్టీల కార్పొరేటర్లున్నప్పటికీ, వర్గాల పరంగా చూస్తే పార్టీలకంటే ఎక్కువ గ్రూపులే వున్నాయి. 18వ తేదీ మంచినీటి ఎద్దడిపై నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో అధికారపార్టీకి చెందిన కార్పొరేటర్లు ఆనం రంగమయూర్‌రెడ్డి, నూనె మల్లిఖార్జున యాదవ్‌లు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. ఆనం మయూర్ మేయర్ అజీజ్ పనితీరును ఎత్తి పొడుస్తూ గతంలోనూ ఇంతకంటే ఎక్కువ ఎండలు కాసాయని, అయినా కార్పొరేషన్ పరిధిలో రెండు పూటలా నీళ్లిచ్చారని, తన తండ్రి ఆనం వివేకానందరెడ్డి హయాంలో అందంగా నిర్మించబడ్డ కార్పొరేషన్ కార్యాలయంలోకి పాములు జొరబడుతున్నాయని దెప్పిపొడిచారు. ఇటీవల మేయర్ అజీజ్ వర్గంలో కీలకంగా వున్న నూనె మల్లిఖార్జునయాదవ్ దీనిని తిప్పికొడుతూ తండ్రి కట్టించిన కార్పొరేషన్ బిల్డింగ్‌లో అప్పుడే పగుళ్లు వచ్చాయని, దానికంటే కూడా పాతమున్సిపల్ ఆఫీసు పటిష్టంగా వుందని చెప్పడంతో ఇరువురి మధ్య వాగ్వాదం రేగింది. తాము చేయాల్సిన పనిని అధికారపార్టీ కార్పొరేటర్లే చేసుకుపోతుండడంతో వైకాపా సభ్యులకు ఇది కాలక్షేపంగా మారింది.

## మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ఘనసన్మానం





మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పోటీల్లో పాల్గొని నెల్లూరుజిల్లాకు మెడల్స్ సాధించిన వెటరన్ క్రీడాకారులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు నిర్మలా నరసింహారెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో వెటరన్ క్రీడాకారులు రాణిస్తూ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడుతున్నారన్నారు. ప్రభుత్వం వీరిని ఆదుకున్నట్లయితే ఇంకామెండుకు దూసుకు పోతారన్నారు. ప్రధానకార్యదర్శి కోటేశ్వరమ్మ, ఉపాధ్యక్షుడు వంశీకృష్ణయ్య, రంగారెడ్డి, చంద్రమౌళి, శశిధర్, ఏసి వాకర్స్ అధ్యక్షుడు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## శరత్ సేవలు అభినందనీయం

### - ప్రశంసించిన బొమ్మిరెడ్డి



నెల్లూరులోని మాగుంట శరత్‌చంద్రారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజలకు చేస్తున్న సామాజిక సేవలు ఎంతో అభినందనీయమైనవని జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ప్రశంసించారు. ఈనెల 15న మాగుంట శరత్‌చంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా ఆ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని జిపిఆర్ కల్యాణమండపంలో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్రవైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, రాజేశ్వరి వైద్యశాల వారి ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, గత కొన్నేళ్ళుగా మాగుంట శరత్‌చంద్రారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజలకు చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ అభినందించారు. అనంతరం, మాగుంట శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, తన పుట్టిన రోజున ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం తనకెంతో ఆనందం కలిగిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'లాయర్' వారపత్రిక అధినేత తుంగా శివప్రభాత్‌రెడ్డి, స్థానిక ప్రముఖులు మాగుంట వెంకటనారాయణ రెడ్డి, ఏ.ప్రసన్నకుమార్‌రెడ్డి, కమతం అశోక్, బాబు, మనోజ్ చౌదరి, చక్రి, ప్రసాద్, మహేంద్ర పాల్గొన్నారు.

## వైద్యుల సమ్మె సమాప్తం

నెల్లూరు పెద్దాసుపత్రి కేంద్రంగా 40రోజులుగా ప్రభుత్వ వైద్యులు చేస్తున్న సమ్మెకు శుభం కార్డు పడింది. 18వ తేదీ విజయవాడలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు జరిపిన చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. వైద్యుల సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో వైద్యులు సమ్మెను విరమించారు.

## గేట్‌లో ర్యాంక్... గ్రేట్

'గేట్' ఫలితాల మొదటి ర్యాంకర్ కోవూరు సుధీర్‌ను 18వ తేదీ నెల్లూరు రూరల్ కనుపర్తిపాడులోని హైస్కూల్‌లో స్థానిక కార్పొరేటర్ బిరదవోలు పద్మజ ఆధ్వర్యంలో సత్కరించారు. సుధీర్‌ది ఆ పక్కనేవున్న సుందరయ్య కాలనీ కావడం, ఆ ప్రాంతం తన డివిజన్ పరిధిలోనే ఉండడంతో పద్మజమ్మ ఆ విద్యార్థిని సత్కరించారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివినా చదువుల్లో రాణించగలరనే దానికి సుధీర్‌ను ఒక ఉదాహరణగా ఆమె చూపించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరికి కిరణాభిషేకం



నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సూర్యకిరణాలు అభిషేకం చేశాయి. దేవస్థానంలో అద్భుతమైన ఈ ఘటన ఆదివారం ఉదయం 6.15గంటల నుంచి ప్రారంభమై 7గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పాలకమండలి గౌరవాధ్యక్షుడు డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ అమ్మవారిని సూర్యకిరణాలు అభిషేకం చేయడం అద్భుతమైన విషయంగా పేర్కొన్నారు. దేవస్థానాన్ని పునర్నిర్మాణం చేయాలని సంకల్పించిన తరుణంలో ఇలా జరగడం శుభపరిణామంగా పేర్కొన్నారు. పాలకమండలి ఛైర్మెన్ దాసా సురేష్‌రాజా, పబ్బిశెట్టి శ్రీనివాసులు, వివేకానంద, శ్రీరాం సురేష్, పెనస సురేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## సిమెంటు ధరలు తగ్గించాలి

సిమెంటు ధరలను రెండువారాల వ్యవధిలో దాదాపు వంద రూపాయలకుపైగా పెంచారని, ధరలను వెంటనే తగ్గించాలని కన్ఫడరేషన్ ఆఫ్ రియల్‌ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఆర్‌ఇడిఏఐ) నెల్లూరు చాప్టర్ అధ్యక్షుడు డి.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిమెంట్ కంపెనీలు సిండికేట్‌గా మారి ఒక్కసారిగా ధరలను పెంచడం దారుణమన్నారు. రోజుకు మూడు షిఫ్టులు పనిచేయాల్సిన సిమెంట్ కంపెనీలు ఒక షిఫ్ట్ మాత్రమే పనిచేసి కృత్రిమ సిమెంటు కొరతను సృష్టిస్తున్నాయన్నారు. నిర్మాణ రంగంపై ఆధారపడిన కార్మికులు పనులు లేక రోడ్డుపై పడే ప్రమాదం ఉందన్నారు. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు, ప్రభుత్వం, చేపట్టిన గృహనిర్మాణాలు, మరుగుదొడ్ల పథకాలు ఈ ధరలతో లక్ష్యాలను పూర్తి చేయడం సాధ్యం కాదన్నారు.

## 'నెరసం' ఆధ్వర్యంలో అంబేద్కర్ కవితోత్సవం



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగువర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 126వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 14న నెల్లూరు జిల్లా రచయితల సంఘం(నెరసం) ఆధ్వర్యంలో కవిసమ్మేళనం నిర్వహించి అనేకమంది కవులను సత్కరించారు. స్థానిక రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారకభవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ వీరయ్య, ఓవస్డీ పెంచలరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నెరసం అధ్యక్షుడు ఏ.జయప్రకాష్ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.సి వీరయ్య మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగుల సేవకే జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రధాన వక్తగా సామాజిక సమరసతా వేదిక నాయకుడు కోడూరు సత్యం మాట్లాడుతూ, జాతీయనాయకుడు బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన అమూల్యమైన సేవలను వివరించారు. తొలుత, డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత, విసి వీరయ్యకు డా.బిఆర్ అంబేద్కర్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం 50మందికి పైగా కవులు పాల్గొని, డా.అంబేద్కర్‌పై స్వీయ కవితాగానంతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పాల్గొన్న కవులందరికీ జ్ఞాపికలు అందజేశారు. నెరసం ప్రధాన కార్యదర్శి పాతూరు అన్నపూర్ణ సభను నిర్వహించారు. నెరసం ఉపాధ్యక్షులు మాటేటి రత్నప్రసాద్, జాయింట్ సెక్రటరీ జి.లలిత, సభ్యులు విజయదుర్గ, డి.టి హరికృష్ణ, షేక్ సత్తార్‌తో పాటు ఆచార్య ఆదిత్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# అంకితభావంతోనే మంచి ఫలితాలు


## - రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి

చిత్తశుద్ధి, అంకితభావం వున్న అధికారులవల్లే మంచి ఫలితాలు సాధించుకోగలుగుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 15వ తేదీ నెల్లూరుజిల్లా పరిషత్ కార్యాలయంలో వివిధ పథకాలపై జిల్లా అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు అధ్యక్షత వహించారు. మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు, రైతులు, ఎస్సీ ఎస్టీలను దృష్టిలో పెట్టుకుని అధికారులు పని చేయాలన్నారు. ప్రభుత్వం ఆయా శాఖలకు కేటాయించిన నిధులను నూరుశాతం ఖర్చుచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. అనేకమంది పేదలు చిన్నచిన్న పనుల కోసం ఎంఆర్ఓ, యండిఓ తదితర ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నారని, ఇది మంచి పరిణామం కాదన్నారు. గతంలో దక్కిలి తదితర మండలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసి 24గంటల్లోనే నీటిని పంపింగ్ చేయడం ద్వారా పంటలను కాపాడామని మంత్రి తెలిపారు. రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల్లో నాణ్యత లేకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అలాంటి కంపెనీలపై తీవ్రమైన చర్యలు తీసుకుంటానని హెచ్చ రించారు. కలెక్టర్ ముత్యాలరాజు మాట్లాడుతూ గత ఏడాది అనేక మండలాల్లో ఏర్పడిన కరువు దృష్ట్యా, 1212కోట్లు రిలీఫ్ కావాలని కేంద్ర బృందానికి నివేదించామని, ఆ నిధులు వస్తే విత్తనాలు, పురుగు మందులు, ఎరువులకు కొంతమేర ఇవ్వచ్చని మంత్రికి వివరించారు. గ్రామీణ నీటి సరఫరా పథకంలో ప్రభుత్వం నుండి నిధుల కోసం తాత్సారం చేయకుండా అత్యవసరమైన పనులు చేపట్టాలని, అందుకు కావాల్సిన నిధులు జిల్లా స్థాయిలో తాను మంజూరు చేయగలనని ఆ శాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్‌కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్, జాయింట్ కలెక్టర్-2 షేక్ రంజిత్‌బాషా, జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

• శివారు కాలనీలకు...

# ప్రత్యేక నిధి అవసరం

## - రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని శివారు ప్రాంత కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 16న ఆయన 38వ డివిజన్‌లోని మనుమసిద్ధినగర్, పుత్తా లే-అవుట్‌లలో ప్రజాబాట నిర్వహించి, స్థానిక సమస్యలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అనేకమంది రూరల్ నియోజకవర్గంలోని శివారు కాలనీల్లో నివాసం ఏర్పరుచుకుంటున్నారని, జనావాసాలతో రూరల్ కాలనీలు వేగవంతంగా విస్తరిస్తున్నాయని, అయితే ఈ ప్రాంతాల్లో కనీస వసతులు లేకపోవడం విచారకరమని అన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి నగర కార్పొరేషన్ కేటాయిస్తున్న నిధులు చాలడం లేదని, కనుక ప్రత్యేకించి 'శివారు కాలనీ అభివృద్ధి నిధి' ఏర్పాటుచేయాలని జిల్లా మంత్రులకు, కలెక్టర్, మేయర్, కమిషనర్లకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, ఈ విషయలో అందరితో కలసి పనిచేసేందుకు తానెప్పుడూ సిద్ధంగా వుంటానని, తనకెలాంటి భేషజాలు లేవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చంద్రారెడ్డి, మురళీకృష్ణయాదవ్, మధుయాదవ్, 38వ డివిజన్ ఇన్‌ఛార్జ్ మందా పెద్దబాబు, వి.రంగా, శ్రీనివాసులు, ఎం.సునీల్‌కుమార్‌రెడ్డి, గండవరం చంద్ర, ఓబులేసు, జి.శ్రీనివాసరావు, ఎ.మునిరత్నం, కె. కొండయ్యఆచారి, ఎస్.సుబ్బారావు, వి.మదుసూదన్‌రావు, ఎం.శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాసులురెడ్డి, రాచూరు లక్ష్మయ్య, జి.వెంకటేశ్వర్లు, కె.రవి, జి.సురేష్, పి.వెంకటేశ్వర్లు ఆచారి, కడియంపాటి చిన్నా పాల్గొన్నారు.

# మన సంస్కృతి, సంప్రదాయాలు మహోన్నతం

## - బీద రమణయ్య, బీద బుజ్జమ్మ స్మారక పురస్కారాల ప్రదానోత్సవంలో బీద












భారతదేశంలోని కుటుంబ బంధం, సోదర భావం, సంస్కృతి, సంప్రదాయాలు ఏ దేశంలో లేవని ఏపి రాజధాని అభివృద్ధి కమిటి సభ్యులు బీద మస్తాన్‌రావు అన్నారు. ఆదివారం కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాలులో బీద రమణయ్య స్మారక సాహితీ అవార్డు, బీద బుజ్జమ్మ స్మారక అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే కళాకారులతో పాటు విశేష ప్రతిభావంతులైన మహిళలను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రుల పేరుతో పురస్కారాలను అందిస్తున్నామన్నారు. బీద రమణయ్య స్మారక సాహిత్య పురస్కారాన్ని సినీ రచయిత దర్శకుడు వై.కాశీవిశ్వనాథ్‌కు, బీద బుజ్జమ్మ స్మారక పురస్కారాన్ని పర్వతారోహకురాలు డాక్టర్ మల్లి దొరసానమ్మలకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కళాంజలి పురస్కారాలను సినీ, టీవీ దర్శకులు అళహరి, సినీ రచయిత, దర్శకులు నాగభైరవ వీరబాబు, జబర్దస్త్ ఫేం, మిమిక్రీ ఆర్టిస్ట్ శాంతికుమార్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన 'లాయర్' వారపత్రిక సంపాదకులు తుంగా శివప్రభాత్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ విలువలు పూర్తిగా పడిపోతున్న ఈరోజుల్లో బీద మస్తాన్‌రావు అన్నచెల్లెళ్ళు, అక్కతమ్ముళ్ళ అనుబంధానికి ఎంత విలువ ఇస్తాడో చెప్పడానికి ఈ రోజు డా॥ మల్లి దొరసానమ్మకు ఇస్తున్న అవార్డే నిదర్శనమని అన్నారు. తమ్ముడి ఆశయాలకు స్ఫూర్తినిచ్చి తన తమ్ముడు అసువులుబాసిన తదనంతరం ఆ ఆశయ సాధనలో తాను భాగస్వామై... మల్లి దొరసానమ్మ తమ్ముడు పట్ల చూపిస్తున్న ప్రేమానురాగాలకు గుర్తుగా బీద మస్తాన్‌రావు ఈ అవార్డును ప్రదానం చేసారన్నారు. ఇద్దరు అక్కలు, ఇద్దరు చెల్లెళ్ళని, ముద్దుల తమ్ముడిగా, అనురాగాలు పంచే అన్నయ్యగా ఆ కుటుంబంలో ఆయన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడని అన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. సభాకార్యక్రమానికి ముందు నిర్వహించిన సినీ సంగీత విభావరి, బేబి నజియా నృత్య ప్రదర్శన, పాడుతాతీయగా-2017 విజేత సుగంధిని ఆలపించిన గీతాలు, జబర్దస్త్ ఫేం శాంతికుమార్ మిమిక్రీ సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కిలారి వెంకటస్వామినాయుడు, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటి కమిషనర్ ఎస్.ఇ. కృష్ణమోహన్‌రెడ్డి, కావలి మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొని మాట్లాడారు. సంస్థ వ్యవస్థాపకులు కళాంజలి అనంత్, ప్రముఖ కవి చిన్ని నారాయణరావు, దువ్వూరు బెనర్జీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన అన్నమయ్య సంకీర్తనల పోటీల్లో విజేతలకు బహుమతుల అందజేశారు. కళాంజలి కామెడి క్లబ్ బ్రోచర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.



ముంబయిలో

# రఘుకు సత్కారం

నవీముంబాయి వషీ ప్రాంతంలోని సిడ్కో కన్వెన్షన్ సెంటర్‌లో "అంతర్జాతీయ తెలుగు వెలుగు మహోత్సవం" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారిషస్ దేశ ఉపాధ్యక్షుడు పరంశివం పిళ్ళై పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సాహిత్య సేవలు అందిస్తున్న



నెల్లూరీయుడు, ప్రముఖ రచయిత డా॥ రాచపాళెం రఘును ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం నెల్లూరుకు చెందిన కవులు, రచయితలు బూతపాటి కిరణశ్రీ, ములుగు మైథిలీ లక్ష్మి, పోట్లూరు సుబ్రహ్మణ్యంలను రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్ ఘనంగా సత్కరించారు. ఈమేరకు సింహపురికి చెందిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు వారికి అభినందనలు తెలియజేశారు.


శ్రీ రంగనాథ పరబ్రహ్మణే నమః | శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానము

రంగనాయకులపేట, నెల్లూరు. ఫోన్ : 0861 - 2331156

శ్రీ రంగనాథస్వామి వారి పుష్పపల్లకీ మహోత్సవము మరియు శ్రీ భగవద్రామానుజాచార్యుల వారి సహస్రాబ్ది (1000వ) జయంతి మహోత్సవములు

తేది. 21.04.2017 శుక్రవారము నుండి 02.05.2017 మంగళవారము వరకు

విశేష కార్యక్రమములు

| | | | |
|---|---|---|---|
| 22.04.17 | శనివారము | సా॥ 6.30గం.లకు | బంగారు పల్లకీ పేట ఉత్సవము |
| 23.04.17 | ఆదివారము | సా॥ 6.30గం.లకు | చిన్నశేష వాహన పేట ఉత్సవము |
| 24.04.17 | సోమవారము | సా॥ 6.30గం.లకు | గజ వాహన పేట ఉత్సవము |
| 25.04.17 | మంగళవారము | సా॥ 6.30గం.లకు | సింహ వాహన పేట ఉత్సవము |
| 26.04.17 | బుధవారము | సా॥ 6.30గం.లకు | హంస వాహన పేట ఉత్సవము |
| 27.04.17 | గురువారము | సా॥ 6.30గం.లకు | అశ్వ వాహన పేట ఉత్సవము |
| 28.04.17 | శుక్రవారము | సా॥ 6.30గం.లకు | చంద్రప్రభ వాహన పేట ఉత్సవము |
| 29.04.17 | శనివారము | ఉ॥ 7.00గం.లకు | పెద్దశేష వాహన పేట ఉత్సవము |
| 30.04.17 | ఆదివారము | సా॥ 6.30గం.లకు | రథోత్సవము |

బుధజన విధేయులు

మంచికంటి సుధాకర్‌రావు, ఛైర్మెన్

పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్యనిర్వహణాధికారి

మరియు ధర్మకర్తల మండలి

# తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్, పక్కన చైర్‌పర్సన్ పొనకా దేవసేన తదితరులు

ప్రజలకు గ్రామాలలో, పట్టణంలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. రోడ్లు భవనాలు అతిథిగృహంలో గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా నియోజకవర్గంలోని సమస్యలను మండలాల వారీగా నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడా ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకునేలా చూడాలని, అవసరమైన చోట్ల బోర్లు, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన, ఏఎంసి ఛైర్మన్ బొల్లినేని కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, నాయకులు సోమిశెట్టి చెంచురామయ్య, పిట్టి నాగరాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్ వార్తలు

# లయన్స్ క్లబ్ దంత పరీక్షలు



దంత పరీక్షలు చేస్తున్న డాక్టర్ నారాయణ

గూడూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చెన్నూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. గూడూరు నారాయణ హాస్పిటల్ డాక్టర్ నారాయణ బృందంతో దంత పరీక్షలు జరిపారని క్లబ్ అధ్యక్షుడు నెలబల్లి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి.చంద్రశేఖర్, ట్రెజరర్ కడివేటి చంద్రశేఖర్, క్లబ్‌సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, రమణయ్య, మోహన్, గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 126వ జయంతి సందర్భంగా గూడూరు హెడ్‌పోస్టాఫీసు ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అరవ పార్వతయ్య, దాసరి కృష్ణ, బాబయ్య, నాశిన భాస్కర్‌గౌడ్, రమణయ్య, ఉడతా శరత్‌యాదవ్ తదితరులు

# అక్రమకట్టడాలపై చర్యలు

గూడూరు పురపాలక పరిధిలో అనుమతి లేకుండా అక్రమంగా కట్టడాలు కడితే కఠినచర్యలు తీసుకొంటామని పురపాలక అధ్యక్షురాలు పొనకా దేవసేన అన్నారు. గూడూరు పట్టణంలోని ముత్యాలపేట ప్రాంతంలో ఓ భవనం నిర్మాణాన్ని కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆమె సోమవారం పరిశీలించారు. పురపాలక సంఘం అనుమతి తీసుకోకుండా భవనం నిర్మిస్తున్నట్లు కొందరు ఫిర్యాదు చేయడంతో పరిశీలించేందుకు పురపాలక సంఘం అధికారులతో కలిసివచ్చారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో అనుమతి లేకుండా కట్టడాలు కడితే చర్యలు తప్పవని అన్నారు. పురపాలక పరిధిలో ఎటువంటి కట్టడాలైనా అనుమతులు తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కట్టుకోవాలిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేఘనకు ఎమ్మెల్యే అభినందనలు



గూడూరు పట్టణానికి చెందిన ఎం.మేఘన ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం, రాష్ట్రంలో ఉత్తమ స్థానం సాధించడంపై సోమవారం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అభినందించారు. పట్టణంలోని గమళ్లపాలెంలో మేఘనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రశంసించారు. గూడూరు పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం పరంగా ఏమైనా సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వి.శివకుమార్, పట్టణ ఎస్సై సుధాకర్, మేఘన తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఉత్తమ అధ్యక్షుడిగా అశోక్‌చక్రవర్తి



గూడూరు పట్టణంలోని రోటరీ క్లబ్ 2015–16వ సంవత్సరంలో చేసిన సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు అశోక్‌చక్రవర్తి అన్నారు. గూడూరు పట్టణంలోని రోటరీక్లబ్‌లో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ 2015–16 సంవత్సరానికి సంబంధించి ఉత్తమ అధ్యక్షుడిగా అశోక్‌చక్రవర్తి, ఉత్తమ కార్యదర్శిగా మునిరాజాను అవార్డులు వరించాయని తెలిపారు. విద్య, వైద్య, సామాజిక సేవా రంగాలకు జిల్లాలోనే ప్రథమంగా నిలిచి 20అవార్డులు రావడం గూడూరు రోటరీ క్లబ్ ప్రతిష్టను పెంచాయని తెలిపారు. సీనియర్ రొటేరియన్ దశరథరామిరెడ్డి చేసిన సేవలకు ట్రూ రొటేరియన్ బంగారు ఉంగరం బహుమతిగా వరించిందని తెలిపారు. ఈ సమావేశంలో జానకిరామిరెడ్డి, బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి, కె.మునిగిరీష్, రాఘవరెడ్డి, నాగేంద్రప్రసాద్, రామకృష్ణ, స్వరూప్, రత్నం, రోటరీక్లబ్ అధ్యక్షుడు నాగసూరి గోపాలరావు, కె.సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





గూడూరు పట్టణం ఎగువవీరారెడ్డిపల్లిలో డా॥ బి.ఆర్.అంబేద్కర్ 126వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, చైర్‌పర్సన్ పొనకా దేవసేన, టిడిపి నాయకులు

# ఎన్నెస్కె సాహితీసేవ అపూర్వం

## - మహామహోపాధ్యాయ చింతలపాటి



ప్రముఖ చరిత్రకారుడు, సాహితీవేత్త నేలనూతల శ్రీకృష్ణమూర్తి (ఎన్నెస్కె) సాహితీసేవ అపూర్వం.. అసామాన్యమైనదని నెల్లూరు వేదసంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, 'మహామహోపాధ్యాయ' బిరుదాంకితుడైన బ్రహ్మశ్రీ డా. చింతలపాటి పూర్ణానందశాస్త్రి కొనియాడారు. ఈ నెల 16న నెల్లూరులోని రేబాల లక్ష్మీనరసారెడ్డి (జూనియర్) సమావేశ మందిరం క్రిందిహాలులో ఎన్నెస్కె 14వ స్మారకోపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో డా. చింతలపాటి మాట్లాడుతూ ఎన్నెస్కె సాహిత్యాభిమానాన్ని, సారస్వతసేవను వివరించారు. విద్యారణ్యస్వామి రచించిన 'కాలజ్ఞానము' అనే తాళపత్ర గ్రంథాన్ని తనకు ఎన్నెస్కెగారు ఇచ్చి, దాని శుద్ధమైన రాతప్రతిని తయారుచేయమన్నారని, అలా చెప్పడమేకాక ప్రతిరోజూ ఆ రాతప్రతి తయారీ ఎంతవరకు వచ్చిందని పర్యవేక్షిస్తుండేవారని, సారస్వతసేవ పట్ల ఆయన కెంతో ఆసక్తి అని అంటూ, కేవలం మూడునెలల కాలంలోనే ఆ పనిని తాను పూర్తిచేయగలిగానని అన్నారు. ఎన్నెస్కెని అభిమానించేవారు ఎందరో వుండేవారని, అదేవిధంగా ఎన్నెస్కె కూడా తన శిష్యులను ఎంతగానో ఆదరించి ప్రోత్సహించేవారని అన్నారు. అనంతరం ఆయన 'సంస్కృత వాఙ్మయ సేవ' అనే అంశంపై ప్రసంగించి నేలనూతల శ్రీకృష్ణమూర్తి స్మారక సమ్మానం స్వీకరించారు. సంస్కారంతో కూడిన భాష సంస్కృత భాష అని మహాకవి కాళిదాసు పేర్కొన్నారని, సమాజాన్ని సన్మార్గంలో నడవడానికి కావ్యాలు నాటకాలు రచింపబడ్డాయని ఆయన అన్నారు. సంస్కృత భాష ఎంతో మధురమైనదని అన్నారు. ఇటీవల డా. చింతలపాటికి ఎంతో విశిష్టమైన మహామహోపాధ్యాయ బిరుదు లభించిన సందర్భంగా ఈ సభలో డా. చింతలపాటికి ప్రత్యేక అభినందన కార్యక్రమం కూడా నిర్వహించి ఆయన్ను ఘనంగా సత్కరించారు. వర్ధమాన సమాజం కార్యదర్శి మజ్జిగ ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థలనటుడు, రాష్ట్రప్రభుత్వ 'హంస' అవార్డు గ్రహీత పొన్నాల రామసుబ్బారెడ్డి, ప్రముఖ రంగస్థల, సినీనటులు ఎస్ఎల్ నరసింహం, ప్రముఖ రంగస్థల నటుడు వల్లకవి వెంకటసుబ్బారావు, సాహితీవేత్తలు వేదం వేంకట్రామన్, ఉడాలి నరసింహశాస్త్రి, మోపూరు వేణుగోపాలయ్య, డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, మెట్టు రామచంద్రప్రసాద్, ఊరిబిండి వెంకటసుబ్రహ్మణ్యం, ఆలూరి శిరోమణి శర్మ, శివరామయ్య ఆచారి, ఎన్.సుందరబాబు, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఏవి సుబ్బరాయుడు, వి.ఆర్‌సి ఫిజిక్స్ విభాగాధిపతి డా.ఎం. సుబ్రహ్మణ్యం, ఐవి రాఘవశాస్త్రి, డా. బివి రమణమూర్తి, అమరా వెంకటేశ్వరరావు, పి.సాయినారాయణ, బత్తిన సాయికుమార్ రెడ్డి, దుర్భా మురళీకృష్ణ పాల్గొన్నారు.

గల్పిక

# బెస్ట్ డెమోక్రసీ లీడర్‌గా చంద్రబాబు

హైటెక్‌రత్న, నవ్యాంధ్ర సీఎం చంద్రబాబునాయుడు ఆరోజు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌లోని తన కష్టార్జితంతో కట్టించుకున్న తన పేదింటికి చేరుకున్నాడు. ఆరోజు ఎక్కడెక్కడ ఏమేమి కార్యక్రమాలు జరిగాయో చూద్దామని టీవీ ఆన్ చేసి తనకిష్టమైన ఏబిసిడి ఛానెల్ పెట్టుకున్నాడు. తన తనయుడు నారా లోకేష్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వార్త రాసాగింది. అంబేద్కర్ విగ్రహానికి దండేసి దండం పెట్టుకున్న అనంతరం లోకేష్ ఆవేశంగా ప్రసంగించడం మొదలుపెట్టాడు. ఆ సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 126వ వర్ధంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలని చెప్పాడు. ఆ మాట వినడంతోనే చంద్రబాబు తల పట్టుకున్నాడు. వీణ్ణి కాదు అనుకోవాల్సింది, వీడికి చదువు చెప్పినోడిని అనుకోవాలి, జయంతికి, వర్ధంతికి తేడా తెలియకుండా చదువుచెప్పారు. మంత్రి అయ్యాకన్నా మారుతాడనుకుంటే క్యారెక్టర్‌లో ఏ మాత్రం తేడా లేదనుకుని 'ఆత్మసాక్షి' ఛానెల్ మార్చాడు. అంబటి రాంబాబు ప్రెస్‌మీట్ పెట్టి... అబ్బకు ఆంగ్లం సరిగా రాదు, కొడుక్కి ఆంధ్రం సరిగా రాదు... జయంతులకు, వర్ధంతులకు కూడా తేడా తెలియని వాళ్ళు ఆంధ్రప్రదేశ్‌ను అమెరికాలాగా చేస్తామని, అమరావతిని ఐటి రాజధానిగా చేస్తామని చెబుతుంటారు. దీనిని మనం నమ్మాలి. ఎవరన్నా వర్ధంతికి శుభాకాంక్షలు చెబుతారండి... అది ఒక్క లోకేష్‌బాబుకే చెల్లింది అని విమర్శిస్తున్నాడు. అది చూసాక చంద్రబాబుకు ఇంకా చిర్రెత్తుకొచ్చింది. లోకేష్ ఎప్పుడన్నా ఒకసారి నోరు విప్పితేనే ఇలా గబ్బు అవుతుంది. కేటీఆర్‌లాగా రోజూ మైకు పట్టుకుంటే ఇంకెంత కంపవుతుందోనని మదనపడుతూ బెడ్‌రూంలోకి వెళ్ళి తలక్రింద దిండు పెట్టుకుని... దేవా, ఈ ప్రతిపక్షాలకు మంచిబుద్ధిని ప్రసాదించు, నేను చేసే ప్రతి మంచి పనికీ పెడార్థాలు తీస్తున్నారు. వారి మనసులు మార్చు, నా ప్రయత్నాలను అర్థం చేసుకునే మనసును వారికివ్వు అని ప్రార్థిస్తూ నిద్రలోకి జారుకున్నాడు.

★ ★ ★ ★ ★

ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం. ప్రధాని నరేంద్రమోడీతో పాటు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, వెంకయ్యనాయుడు, సుష్మాస్వరాజ్, అనంతరాము, అరుణ్‌జైట్లీలు సమావేశమై వున్నారు. ఈ ఏడాది బెస్ట్ డెమోక్రసీ సీఎం అవార్డును ఎవరికిద్దామంటారని మోడీ అడిగాడు. అరుణ్‌జైట్లీ వుండి శివరాజ్‌సింగ్ చౌహాన్ పేరును, సుష్మాస్వరాజ్ దేవేంద్ర ఫడ్నవీస్ పేరును, రాజ్‌నాథ్‌సింగ్ రమణ్‌సింగ్ పేరును ప్రతిపాదించారు. అప్పుడు వెంకయ్యనాయుడు ఆవేశంగా... దేశంలో ప్రజాస్వామ్య బలోపేతానికి వారు ఏం చేసారని ఈ అవార్డులివ్వాలి. ఈ అవార్డ్‌కు బెస్ట్ లీడర్ చంద్రబాబు నాయుడు. ఆయన సీఎం అయ్యాక ఈ మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఎంతో బలపడింది. ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించడానికి ఆయన ఎన్నో కొత్త దారులు కనిపెట్టారు. ఆయనెప్పుడూ తన స్వార్థం చూసుకోలేదు. తన పార్టీ వాళ్లకే పదవులు ఇవ్వాలనుకోలేదు. అందరినీ సమంగా చూసాడు. అన్ని పార్టీల వారినీ గౌరవించాడు. అంతెందుకు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు... ఆ ఓటుకు అత్యధిక రేటు వచ్చేలా చేసిన ఘనత కూడా ఆయనదే! కాబట్టి ఈ అవార్డుకు అన్ని విధాలా ఆయనే అర్హుడని వెంకయ్య చెప్పడంతో మిగతావాళ్లు కూడా ఆయన వాదనతో ఏకీభవించారు. చంద్రబాబును 'ఉత్తమ ప్రజాస్వామ్య రక్షక్' అవార్డుకు ఎంపిక చేశారు.

★ ★ ★ ★ ★

ఢిల్లీలోని అశోక హాల్... ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నేతలందరూ హాజరయ్యారు. వెంకయ్యనాయుడు అధ్యక్షోపన్యాసం చేస్తూ.... ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో తమవంతు కృషి చేసిన నాయకులను గుర్తించి ప్రతి సంవత్సరం ఒక్కో నాయకుడికి 'ఉత్తమ ప్రజాస్వామ్య పరిరక్షక్' అవార్డులివ్వాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రజాస్వామ్య విధానాలను ఆవిష్కరించి, ఓట్లతోనే కాదు నోట్లతోనూ జయాపజయాలను నిర్ణయించవచ్చని చాటిచెప్పిన చంద్రబాబును ఈ ఏటి 'ఉత్తమ ప్రజాస్వామ్య పరిరక్షక్' అవార్డును అందుకోవాల్సిందిగా కోరాడు. అప్పుడు సభ మధ్యలో నుండి... 'ఆపండి..' అనే కేక వినిపించింది. అందరూ అటువైపు చూసారు. తమిళనాడు సీఎం పళనిస్వామి లేచి నిలబడివున్నాడు. ఆయన ఆవేశంగా... కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా నూటపాతికమంది ఎమ్మెల్యేలను ఫామ్‌హౌస్‌లో పెట్టుకుని కాపాడి ప్రజాస్వామ్య పద్ధతిలో ముఖ్యమంత్రి నయ్యాను, ఆ అవార్డు నాకే రావాలన్నాడు. అప్పుడే సభ మధ్యలో నుండి... నీకు అంత సీన్ లేదు అనే మాట వినిపించింది. అందరూ ఆ వైపు చూసారు. వైకాపా నేత జగన్ లేచి వున్నాడు. ఆయన పళనిస్వామి వైపు ఆవేశంగా చూస్తూ... నీకు అంత సీన్ లేదు. నూటపాతికమంది ఎమ్మెల్యేలను పెట్టుకుని కూడా సీఎం కావడానికి నువ్వు నానా తంటాలు పడ్డావు. అదే మా చంద్రబాబు 1995లో వైశ్రాయ్ హోటల్‌లో 20మంది ఎమ్మెల్యేలను పెట్టుకుని డ్రామా ఆడించి సీఎం అయ్యాడు. నువ్వు గొప్పా, మా చంద్రబాబు గొప్పా అని ప్రశ్నించాడు. దానికి సమాధానం చెప్పలేక పళనిస్వామి తల వంచాడు. తర్వాత జగనే వుండి... మాది పాండవులు, కౌరవుల బంధం. ఏపిలో మేం మేం కొట్టుకుంటే శత్రువులం... అదే పరాయి రాష్ట్రం వాళ్ళు మాపైకి వస్తే అందరమూ మిత్రులమే... మా స్టేట్ సీఎంకు ఈ అవార్డు వస్తుందంటే, మాకొచ్చినట్లే కదా... అని చెప్పి కూర్చున్నాడు. జగన్ ఉన్నట్లుండి తనపై చూపించిన అభిమానాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోయాడు. ఇంతకాలం ఇలాంటి డైమండ్‌నా నేను తిట్టింది, నా వాళ్ల చేత తిట్టించింది అని పశ్చాత్తాపడుతూ ఏడవ సాగాడు. బాబు ఏడుస్తున్నాడు గాని గొంతులో నుండి సౌండ్ రాలేదు. సౌండ్ రాకపోయేసరికి నాకేదో అయ్యిందనే ఆందోళనతో చంద్రబాబు పెద్దగా అరిచాడు. ఈసారి సౌండ్ బయటకొచ్చింది. కాకపోతే ఆ సౌండ్‌కు పక్కనే నిద్రిస్తున్న భువనేశ్వరీదేవి బెదిరిపోయి లేచింది. వెంటనే చంద్రబాబు ముఖం మీద నీళ్ళు చల్లింది. చంద్రబాబు అప్పుడు తెప్పరిల్లుకున్నాడు. అప్పటిదాకా తనకొచ్చింది కల అని తెలుసుకున్నాడు. ఇక బుద్ధుంటే రాత్రి పడుకునేముందు 'ఆత్మసాక్షి' ఛానెల్ వార్తలను చూడకూడదు, లోకేష్ స్పీచ్‌లను వినకూడదు అని నిర్ణయించుకుని మళ్ళీ ముసుగుతన్నాడు.

---

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

ఉద్యోగ నిర్వహణలో జాగ్రత్త వహించండి. యజమానులకు వర్కర్లతో ఇబ్బందులుంటాయి. షేర్లు, పెట్టుబడులు నిరుత్సాహం కలిగిస్తాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ పెట్టండి. ప్రభుత్వ అనుమతులలో ఆలస్యం, ఆర్థికావకాశాలు తగ్గిపోవడం ఉంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. వస్తువులు డబ్బు జాగ్రత్తగా పెట్టుకొనండి. ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

శుభవార్తలు వింటారు. దైవకార్యాలలో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయంలో పనులు ఆలస్యం కాగలవు. విద్యా ప్రగతి బాగుంటుంది. గృహ వస్తు వాహన రిపేర్ల ఖర్చులు, ప్రయాణ ఖర్చులు బాగుంటాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించండి. విద్యాప్రగతి బాగుంటుంది. చేసే పనికి కృషికి తగ్గట్లుగా ఆర్థిక స్థితి ఉండదు. ఖర్చులు బాగా పెరిగిపోతాయి.

## మిథునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

కోర్టు వ్యవహారాలలో అనుకూలత, రావలసిన బాకీలు కొంతవరకు లభించడం జరుగుతుంది. వస్తు వాహన గృహ రిపేర్ల ఖర్చులుంటాయి. ఉద్యోగులకు అధికారులతో సత్సంబంధాలుంటాయి. విద్యాప్రగతి ఉంటుంది. వ్యవహారాలలో నిర్ణయాలను, ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా జరుపుతారు. మాట, ప్రవర్తనలో తొందరపాటు లేకుండా చూచుకొనండి.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

దైవ కార్యాలలో పాల్గొనడం, ప్రముఖులు పరిచయాలుంటాయి. షేర్లు పెట్టుబడుల మీద లాభాలుంటాయి. ఉద్యోగులకు అధికారుల వల్ల సహచరుల వల్ల సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారాలలో రాబడి కొద్దిగా పెరుగుతుంది. ఉపాధి పథకాలలో నిలద్రొక్కుకుంటారు. కళా క్రీడా శాస్త్ర వైద్య రంగాల వారికి పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఉద్యోగులకు ప్రయోజనం కలిగే పనులు జరగడం, అధికార వర్గ అనుకూలత ఉంటుంది. ఆస్థి వ్యవహారాలు, కోర్టు వ్యవహారాలు పరిష్కారానికి రాగలవు. శుభకార్య ప్రయత్నాలు, అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. కొత్త వస్తువులు సమకూరుతాయి. కుటుంబంలో చిన్నచిన్న విషయాల వల్ల అభిప్రాయ బేధాలుంటాయి కాబట్టి సర్దుకొనిపోవాలి.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రావలసిన బాకీలు లభించడం, స్థిరాస్తుల లావాదేవీలు జరుగగలవు. హామీలు ఇవ్వడం, రిస్క్ తీసుకొనడం చేయవద్దు. ఉద్యోగార్థులకు అవకాశాలు లభించగలవు. ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఉంటుంది. కాని మనస్సుకు కొరతగా అనిపిస్తుంది. కొత్త పెట్టుబడులకు భాగస్వామ్య పెట్టుబడులకు అవకాశాలుంటాయి.



## బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

# రాశి - మీ వాసి

తేది. 21.4.2017 నుండి
తేది. 27.4.2017 వరకు

ఈ వారము మేషంలో రవిబుధులు, వృషభంలో కుజుడు, సింహంలో రాహువు, కన్యలో గురువు, ధనుస్సులో శని, కుంభంలో కేతువు, మీనంలో శుక్రుడు, కుంభ మీన మేష వృషభ రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

**పంచాంగము**

ముహూర్తములు లేవు

**చైత్ర మాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 21 | శుక్ర | దశమి | రా॥ గం.12.26వ॥ |
| తేది. 22 | శని | ఏకాదశి | రా॥ గం.12.04వ॥ |
| తేది. 23 | ఆది | ద్వాదశి | రా॥ గం.11.08వ॥ |
| తేది. 24 | సోమ | త్రయోదశి | రా॥ గం.9.50వ॥ |
| తేది. 25 | మంగళ | చతుర్దశి | రా॥ గం. 8.07వ॥ |
| తేది. 26 | బుధ | అమావాస్య | సా॥ గం.6.08వ॥ |

**వైశాఖ మాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 27 | గురు | పాడ్యమి | సా॥ గం.3.54వ॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కొత్త పథకాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. ఆకర్షణలకు వత్తిడులకు లొంగవద్దు. దూర ప్రయాణాలుంటాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం, పెట్టుబడులపై లాభాలుంటాయి. గృహ వస్తు వాహన రిపేర్లుంటాయి. బంధువుల నుండి శుభవార్త వింటారు. ఆరోగ్యం కాపాడుకొనండి. ఆర్థికముగా పెరుగుదల చేసే పనులన్నీ కలసివస్తాయి.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

బంధుముఖ్యులతో మాటపట్టింపు విరోధాలుంటాయి. జీవిత సహచరులకు ఆరోగ్య లోపం ఉండవచ్చు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. అధికారుల వల్ల ఇబ్బందులు కలుగవచ్చును. గృహ వస్తు వాహన రిపేర్లుండవచ్చును. శ్రమతో అనుకున్న పనులు జరుపుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. కొన్ని ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలలో పొరపాట్లు రాకుండా జాగ్రత్తపడండి.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఉద్యోగులకు పని బాధ్యతలపై శ్రద్ధ ఉండడం, రావలసిన బాకీలు కొంత చేతికందటం, స్థిరాస్తుల క్రయ విక్రయాలు జరుగుట, దూర ప్రయాణాలు తప్పనిసరిగా ఉంటాయి. శుభకార్యాలు నిర్ణయం కావచ్చును. కొత్త కాంట్రాక్టులు అగ్రిమెంట్లు, లీజులకు అవకాశాలు రాగలవు. కుటుంబ సమస్యలను రాజీమార్గంలో సర్దుబాటు చేసికొనగలరు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

కళాక్రీడా మార్కెటింగ్ రంగాల వారికి ప్రోత్సాహకర పరిస్థితులుంటాయి. గృహోపకరణాలు విలువైన వస్తువులు చేకూరుతాయి. దైవకార్యాలలో పాల్గొనడం, సహాయ పడడం జరుగుతుంది. దూర ప్రయాణాలుంటాయి. శుభవార్తలు వింటారు. ఉద్యోగార్థులకు ప్రయత్నాలు ఫలించవచ్చును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. భూలావాదేవీలు వాయిదా వేయండి.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

పెట్టుబడులకు అవకాశాలు, షేర్ల మీద లాభాలుంటాయి. కొత్త వారితో పరిచయాలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. స్థిరాస్తుల క్రయవిక్రయాలు జరుగుతాయి. ప్రభుత్వ అనుమతులు లభించగలవు. ఉద్యోగ బాధ్యతలు పెరిగి విశ్రాంతి తగ్గుతుంది. ఉద్యోగార్థులకు ఇంటర్వ్యూ అవకాశాలు లభిస్తాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. కుటుంబంలో స్వల్పంగా అపార్థాలుండి సర్దుకుంటాయి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

పనులు చేపట్టినవి నిదానంగా జరుగుతాయి. ప్రభుత్వ అనుమతులలో జాప్యం జరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. శుభవార్తలు వింటారు. బంధు ముఖ్యులను ఆత్మీయులను కలుసుకొంటారు. నిరుద్యోగులకు అవకాశాలు, ఉద్యోగులకు బాధ్యతల భారం పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా సాగిపోతాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడగలవు.

# పల్లెల వికాసానికే...

# 'విపిఆర్ వికాస్'

- ప్రజల దాహార్తి తీర్చే విపిఆర్ సేవలు
- తొలివిడతగా 3 గ్రామాల్లో మినరల్ వాటర్‌ప్లాంట్‌లు




నెల్లూరులోని విపిఆర్ ఫౌండేషన్ అధినేత, ప్రముఖ దాత వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అనేక పల్లెల్లో కొత్త పరిమళాలు వీస్తున్నాయి. ఇప్పటికే ఆయన దాతృత్వంతో విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ వాత్సల్యం అనే సంస్థలు సామాజిక సేవలో అగ్రభాగాన వుంటూ జిల్లా ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నాయి. ఈ నేపథ్యంలో, పల్లెల అభ్యున్నతే లక్ష్యంగా విపిఆర్ నూతనంగా ప్రారంభించిన 'విపిఆర్ వికాస్' వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి-ప్రశాంతి దంపతుల సహకారంతో మరింతగా ప్రజల మన్ననలు అందుకుంటోంది. ముఖ్యంగా ప్రతిఒక్కరికీ ప్రాణాధారమైన మంచినీరు అందరికీ అందుబాటులో లేకపోవడం..అనేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో ఆ సమస్యలు తీర్చేందుకు వీరు చేస్తున్న బృహత్ కార్యక్రమాలు అందరి ప్రశంసలకు పాత్రమవుతున్నాయి..సర్వత్రా పల్లెప్రజల ఆశీస్సులను అందుకుంటున్నాయి.



విపిఆర్ వికాస్...అనేది ప్రముఖ వదాన్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి చేపట్టిన నూతన సామాజిక సేవా కార్యక్రమం. జిల్లాలో ఎంపిక చేసిన వెనుకబడిన గ్రామాల్లో మొత్తం నూరు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌లను నెలకొల్పి పల్లెప్రజల దాహార్తి తీర్చాలన్నదే ఆయన లక్ష్యం. ఇందులో భాగంగా ప్రతిగ్రామంలోనూ విపిఆర్ వికాస్ అనే పేరుతో యువతను ఎంపిక చేసుకుని వారి ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు సన్నాహాలు పూర్తిచేశారు. తొలి విడతగా, ఈ నెల 19 వ తేది నుంచి ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాల్లో 8 గ్రామాలను ఎంపికచేసి, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి చేతుల మీదుగా ప్రజల హర్షధ్వానాల మధ్య విపిఆర్ అమృతధార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట కొండాపురం మండలంలోని వెంకటరంగాపురం గ్రామంలో విపిఆర్ సమక్షంలో గ్రామపెద్దలు ఎం.హుస్సేన్, లాల్‌బీ చేతుల మీదుగా మినరల్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా విపిఆర్ గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో విపిఆర్ ఫౌండేషన్ సిఇఓ ప్రొ. వి.నారాయణరెడ్డి, చీఫ్ కో-ఆర్డినేటర్ ఎన్.శంకర్, విపిఆర్ మైనింగ్ డైరెక్టర్ కోటారెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, విపిఆర్ విద్య ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సింహపురి హాస్పిటల్ అధినేత కె.రవీంద్రరెడ్డి, గ్రామసర్పంచ్ శ్రీమతి కుల్లూరు కొండమ్మ, గ్రామపెద్దలు వెంకటేశ్వర్లు, ఖాజాహుస్సేన్‌లతో పాటు విపిఆర్ వికాస్ యువత హనీఫ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం, యువతకు క్రీడల్లో ప్రోత్సాహం ఇచ్చేందుకు విపిఆర్ చేతుల మీదుగా క్రికెట్ కిట్‌లు, వాలీబాల్ కిట్‌లు అందజేశారు. ఆ తర్వాత దుత్తలూరు మండలంలోని ఏరుకొల్లు గ్రామంలో విపిఆర్ సమక్షంలో గ్రామపెద్దలు వెంకటసుబ్బారెడ్డి-సుబ్బమ్మల చేతుల మీదుగా మినరల్ ప్లాంట్‌ను ప్రారంభించారు. నీరే అందరికీ ప్రాణాధారం కనుక, ఈ నీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విపిఆర్ ఈ సందర్భంగా అన్నారు. గ్రామ ప్రజలందరికీ ఈ నీరు సక్రమంగా అందేలా అందరూ సహకరించాలన్నారు. విపిఆర్ వికాస్ యువనాయకుడు ఖాదర్ బాషా ఈ కార్యక్రమంలో పాల్గొని విపిఆర్ సేవాభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కరరెడ్డి, వెంకటరామిరెడ్డి, మస్తాన్, సుబ్బరాయుడు, వెంగయ్య, విపిఆర్ వికాస్ యువత పాల్గొన్నారు. అనంతరం గ్రామ యువతకు విపిఆర్ క్రికెట్ కిట్‌లు, వాలీబాల్ కిట్‌లు అందజేశారు. అనంతరం వరికుంటపాడు మండలం కాంచెరువు గ్రామంలోనూ విపిఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆ గ్రామపెద్దలు వెంకటయ్య-తిరుపతమ్మ చేతుల మీదుగా వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సుబ్బారాయుడు, గ్రామపెద్ద నాగభూషణం, విపిఆర్ యువత నరేష్, నవీన్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామంలోనూ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు విపిఆర్ వారికి క్రికెట్ కిట్‌లు, వాలీబాల్ కిట్‌లు అందజేశారు. కాగా, ఎంతో వ్యయభరితమైనప్పటికీ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తుండడం, గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చడం... విపిఆర్ మానవతాదృక్పధంతో.. సేవాభావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు గ్రామాల్లో ప్రజలందరి ప్రశంసలను అందుకుంటున్నాయి.



## కాలధర్మం

### గణపం బాలగురవారెడ్డి



వింజమూరు మాజీపంచాయితీ సర్పంచ్ గణపం బాలగురవారెడ్డి(67) ఈ నెల 17వతేదీ రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. వింజమూరు సర్పంచ్‌గాను, 9ఏళ్ళు వింజమూరు కో-ఆపరేటివ్ సొసైటి ఛైర్మెన్‌గాను ఆయన సేవలందించారు. ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావుతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫోన్‌లో ఆయన కుటుంబసభ్యులను పరామర్శిం చారు. గణపం బాలగురవారెడ్డి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.

### యిమ్మడిశెట్టి కోటేశ్వరరావు



శ్రీశైలం దేవస్థానం మాజీఛైర్మెన్ యిమ్మడిశెట్టి కోటేశ్వరరావు(61) ఈనెల 14వతేదీన అనారోగ్యంతో కనుమూసారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మాజీగవర్నర్, మాజీముఖ్యమంత్రి కె.రోశయ్యకు ముఖ్యఅనుచరుడిగా వున్న కోటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. వాసవి సత్రముల సముదాయానికి ఛైర్మెన్‌గా వ్యవహరిస్తూ తిరుమల, శ్రీశైలం, షిరిడి, వారణాసి, పుట్టపర్తి తదితర పుణ్యక్షేత్రాల్లో వాసవి సత్రముల అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. నెల్లూరులోని ఆర్యవైశ్య ప్రముఖులందరితోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.

## ఇంటర్ ఫలితాల్లో 'విశ్వసాయి' విజయపరంపర



ఇంటర్ ఫలితాల్లో నెల్లూరులోని మాగుంట లే-అవుట్‌లో వున్న విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. ఎంపిసి, బైపిసి విభాగాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడమే కాక, జిల్లా స్థాయిలో విశ్వసాయి కళాశాల అగ్రగామిగా నిలిచిందని ఆ కళాశాల నిర్వాహకులు పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో వి.హన్సిత 1000కి 989 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలవగా, పి.సాయి స్పందన వెయ్యికి 988 మార్కులు సాధించి ద్వితీయస్థానంలోను, వెయ్యికి 987 మార్కులు సాధించి డి.భవ్యస్ఫూర్తి తృతీయస్థానంలోనూ నిలిచిందని తెలియజేశారు. అదేవిధంగా, సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఏ.లక్ష్మీనిహారిక వెయ్యికి 989 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించగా, ఎస్‌డి.అర్షియ, జి.కిరణ్మయి, పి. కవిత వెయ్యికి 987 మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారన్నారు. ఎస్.వినీల, కె.హితేష్ అరవింద్, కె.రోహిత వెయ్యికి 986 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించారని, మొత్తంగా 59మంది విద్యార్థులు 980మార్కులు పైగానే సాధించి ఇంటర్ పరీక్షల్లో తమ అద్వితీయ ప్రతిభను కనుపరచారని వారు పేర్కొన్నారు. కాగా, జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో సిహెచ్ చరిత 440మార్కులకు గాను 433 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, కె.శాంతికుమార్, ఎస్.ప్రియాంక, టి.భార్గవి 440కి 432మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారన్నారు. ఎస్‌కె సయీం పర్వేజ్, పి.సాయికృష్ణ 440కి 431 మార్కులు సాధించి తృతీయస్థానం సాధించారన్నారు. మొత్తం 10 మంది విద్యార్థులు 430మార్కులకు పైగానే సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కె.మన్విత 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలవగా, ఎం.వసుంధర, పి.మదన్‌మోహన్‌రెడ్డి, 470కి 460 మార్కులు సాధించి ద్వితీయస్థానం సాధించారని, మరో నలుగురు విద్యార్థులు 459 మార్కుల వంతున సాధించి తృతీయస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. మొత్తం 31 మంది విద్యార్థులు ఈ విభాగంలో 450 మార్కులకు పైగానే సాధించి తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బివి నగర్ నిధి నిలయం, విశ్వసాయి కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. కళాశాల ఛైర్మెన్ ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ, తమ కళాశాలలో సరైన ప్రణాళికతో బోధన జరగడం వల్ల, మరోవైపు విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల విద్యార్థులు ఈ అద్భుత విజయాలను సాధించగలిగారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కృష్ణమోహన్, కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులందరినీ అభినందించారు.

# యూజీసీ కమిటీ సిఫార్సులు వెల్లడించాలి




కేంద్రప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు యూజీసి (న్యూఢిల్లీ)వారు 7వ వేతన సవరణ కమిటీ రిపోర్ట్‌ను వెంటనే బహిరంగపరచి ప్రచురించాలంటూ నెల్లూరు నగరంలోని విఆర్ కళాశాల 'ఆక్టా' యూనిట్ సభ్యులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బుధవారం ఏఐఎఫ్‌యుసిటిఓ (అఖిల భారత విశ్వవిద్యాలయ మరియు కళాశాలల అధ్యాపకుల ఐక్యవేదిక) ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే' సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విఆర్ కళాశాల అధ్యాపకులు ఊరేగింపుగా వెళ్ళి ప్రిన్సిపాల్ గది ముందు ప్రదర్శన నిర్వహించారు. యూజీసి వేతన సవరణను, 2016 జనవరి 1వ తేది నుంచి అమలు చేయాల్సివుండగా, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు జారీ చేయకపోవడం అన్యాయమని, వెంటనే కొత్త వేతనాలు అమలుచేయాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. అధ్యాపకుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ కళాశాల 'ఆక్టా' ప్రెసిడెంట్ డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం, ఛైర్మెన్ డాక్టర్ ఎస్.బాబర్ ఆలీమొహిద్దీన్, కార్యదర్శి జి.శ్రీనివాసులు, డాక్టర్ అశోక్‌రావు, విఎస్‌యు ఏరియా సెక్రటరీ మాచవోలు రవీంద్రనాథ్, డా. ఎన్ ప్రభాకర్, డా. టివి రవీంద్రరెడ్డి, శ్రీవాణి, శ్రీనివాసులు, సుబుద్ధి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎనీటైం నో మనీ

నెల్లూరుజిల్లాలో నగదు కోసం ప్రజలు ఏటిఎంల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఏ బ్యాంకు శాఖ ఏటిఎం వద్దకెళ్ళినా "నో క్యాష్" బోర్డులు దర్శనమిస్తున్నాయి. గత ఏడాది నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం పెద్దనోట్లను రద్దు చేసిన తరువాత బ్యాంకులు, ఏటిఎంల వద్ద వినియోగదారులు బారులు తీరారు. జనవరి నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు కాస్త ఉపశమనం కలిగింది. కొన్నాళ్ళుగా మళ్ళీ సంక్షోభం మొదలైంది. బ్యాంకుల వద్ద జనాలు క్యూలు, ఏటిఎంల వద్ద పడిగాపులు ఏమీ లేవు. ఎందుకంటే బ్యాంకుల్లో నగదు లేకపోవడం, ఏటిఎంలు మూసి ఉండడంతో డబ్బు కోసం చాలామంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నగదు కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# అప్పుడే సర్దుబాట్లు!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు 175 ఉండగా అవి 225 అవుతాయని తెలుగు దేశం నాయకులు బుకాయిస్తున్నారు. సీట్లు పెరిగితే ఆయా పార్టీల నుండి తెలుగు దేశంలోకి వచ్చిన వాళ్లందరికీ కూడా సీట్లు సర్దుబాటు చేయొచ్చని చంద్రబాబు ఆలోచన. రాష్ట్రంలో సీట్లు పెరుగుతాయని చంద్ర బాబు చెప్పడం, ఆ పక్కరోజే పార్లమెంటులో సీట్ల పెంపు ఇప్పట్లో కుదరదని కేంద్రమంత్రులు ప్రకటన చేస్తుండడం చూస్తున్నాం. సీట్లు పెరగకపోతే మాత్రం ప్రధాన నష్టం చంద్రబాబుకే! అక్కడ సీట్లు దొరకని నాయకులందరూ వైకాపా వైపు పరుగులు తీసే అవకాశాలున్నాయి.

ఇక పార్లమెంటు సీట్లపై అప్పుడే కర్చీఫ్‌లు వేసుకునే కార్యక్రమం మొదలైంది. గత ఎన్నికల్లో రాజంపేట లోక్‌సభ నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన దగ్గుపాటి పురంధేశ్వరి ఈసారి విజయవాడ లోక్‌సభ నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం నడుస్తోంది. తెలంగాణ వస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న లగడపాటి రాజగోపాల్ కూడా మళ్లీ ఎన్నికల్లో నిలబడే ఆలోచనలో వున్నాడు. మొదట ఆయన వైకాపా సీటునే కోరుకున్నప్పటికి, పురంధేశ్వరికి మాటివ్వడంతో లగడపాటికి కుదరదని చెప్పారని, కాబట్టి ఆయన తెలుగుదేశం సీటు కోసం చంద్రబాబును కలిసాడని సమాచారం. అలాగే వైకాపా గుంటూరు సీటును సినీ నిర్మాత ఒకరు ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆయన గనుక పోటీ చేస్తే ప్రస్తుత ఎంపీ గల్లా జయదేవ్ మళ్ళీ పోటీ చేయక పోవచ్చు.

కాంగ్రెస్‌లో ఒకప్పుడు కీలకంగా పని చేసి విభజన బిల్లు ద్వారా తెరమరుగైన ఉండవల్లి అరుణ్‌కుమార్, కావూరి సాంబరావు, జె.డి.శీలం, పళ్లంరాజు, హర్షకుమార్, చింతా మోహన్ లాంటి సీనియర్లందరూ కూడా రాబోయే ఎన్నికల ద్వారా టీడీపీ లేదా వైకాపాల నుండి రాజకీయ తెరపైకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

# తిరుగుబాట్లతో తలపోటు

(మొదటి పేజీ తరువాయి)

పూడిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని మొదలుకొని మంత్రి పదవి రాని గోరంట్ల బుచ్చయ్యచౌదరి దాకా చాలామంది తెలుగుతమ్ముళ్ళు చంద్రబాబుపై బహిరంగంగానే కారాలు మిరియాలు నూరారు. హఠాత్తుగా జరిగిన తమ్ముళ్ల తిరుగుబాటుతోనే చంద్రబాబు దిమ్మ తిరిగింది. వాటన్నింటిని సర్దుకుని తేరుకునే లోపే సొంత నియోజకవర్గం ఎంపీ ఎన్.శివప్రసాద్ రూపంలో మరో షాక్ తగిలింది. అంబేద్కర్ జయంతి సాక్షిగా చంద్రబాబు విధానాలను ఆయన బహిరంగంగానే ఎండగట్టడం సంచలనం రేపింది. శివప్రసాద్ చిత్తూరు ఎంపీ! దళితుడు. ఆయన ఎంపీ కావడంలో చంద్రబాబు సహకారముంది. అయినా కూడా చంద్రబాబుపై తిరుగుబాటు బావుటా ఎగురవేశాడు.

సొంత ఎంపీయే తనపై విమర్శలు ఎక్కుపెట్టడంతో చంద్రబాబు కక్కలేక మింగలేక సతమతమవుతున్నాడు. క్రమశిక్షణా చర్యల క్రింద వేటు వేద్దామంటే మరి బొజ్జల, గోరంట్ల బుచ్చయ్య, బోండా ఉమలపై ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్న వస్తుంది. దళితులంటే అలుసైపోయారా అనే విమర్శలు ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే అవినీతి ఆరోపణలున్న పత్తిపాటి పుల్లారావు జోలికి పోకుండా దళితవర్గాలకు చెందిన పీతల సుజాత, రావెల కిషోర్‌బాబులను మంత్రి పదవుల నుండి తొలగించి చంద్రబాబు విమర్శల పాలయ్యారు. పార్టీలో ఇతర నాయకుల జోలికిపోకుండా ఎంపీ శివప్రసాద్ మీద చర్యలు తీసుకోలేరు. అలాగని చర్యలు తీసుకోకపోతే చంద్రబాబును రేపు ఇంకో నాయకుడు విమర్శించడానికి లైసెన్స్ ఇచ్చినట్లవుతుంది.

మొత్తంమీద తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ అన్నది నేతిబీరకాయగా మారింది. పార్టీ గీసిన గీత దాటి ప్రవర్తిస్తున్న నాయకులపై ధైర్యంగా చర్యలు తీసుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నాడు. ఇదంతా కూడా పార్టీ సిద్ధాంతమనే లక్ష్మణరేఖను ఆయన ఎప్పుడో దాటేసి ఉండడం వల్లే!


# ఏపిపై కన్నేసిన బిజేపి

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడు తెలుగుదేశం స్థానాన్ని బీజేపీ ఆక్రమించుకోవడానికి ఆస్కారముండేది. ఆ ఛాన్స్‌ను ఆ పార్టీ నాయకులు వదులుకున్నారు. దక్షిణాదిలో పార్టీని విస్తరింపచేయాలనే ప్రణాళికలో భాగంగా ఇప్పుడు ఏపిపై కూడా బీజేపీ శ్రేణులు దృష్టి సారించాయని తెలుస్తోంది. ఇప్పుడు రాష్ట్రంలో రెండు ప్రాంతీయపార్టీలు టీడీపీ, వైసిపిలు బలంగా వున్నాయి. రాబోయే ఎన్నికల తర్వాత గెలిచిన పార్టీ మాత్రమే ఫీల్డ్‌లో వుంటుంది. ఓడిన పార్టీ కేడర్‌ను తమ పార్టీలో కలుపుకుపోవాలనే ప్లాన్‌లో బీజేపీ వుంది. ఏ పార్టీతో పొత్తు పెట్టుకున్నా బీజేపీ మళ్ళీ తోక పార్టీలాగే అవుతుంది. కాబట్టి వచ్చే ఎన్నికల్లో పొత్తు లేకుండా పోటీచేసి రాష్ట్రంలో ఉనికిని చాటుకోవడం ప్రధాన లక్ష్యం. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ ఓడిపోయినా కూడా ఆ పార్టీకి అవే చివరి ఎన్నికలు, ఆ పార్టీ స్థానంలోకి బీజేపీ ప్రవేశించడం ఖాయంగా కనిపిస్తోంది.

సంస్మరణ





కీ॥శే॥ బోగొల్లు నారాయణరెడ్డి గారు

నిర్యాణం: 23-4-1995 వర్ధంతి: 23-4-2017

మా తండ్రి

బోగొల్లు నారాయణరెడ్డి గారి

22వ వర్ధంతి సందర్భంగా

వారి పవిత్ర ఆత్మకు

శాంతి చేకూరాలని ఆశిస్తూ...

బి.మోహన్‌రెడ్డి Architect & Engineer


Mohan Architects (P) Ltd.,

Chennai

ఫోన్: 044-24510157

మరియు

కుటుంబసభ్యులు




Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com